ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం



మంగళవారం 24 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 91 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో
# కీలక నిర్ణయం

- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ ఆమోదం
- కాళేశ్వరం కమిషన్‌కు కేబినేట్ మినిట్స్ నోట్ అందచేత
- కొత్తగా స్పోర్ట్స్ పాలసీకి కేబినేట్ ఆమోదం
- రైతుభరోసా విజయవంతంతో నేడు రైతునేస్తం సభ
- బనకచర్లపై రాజీపడేది లేదని నిర్ణయం
- కేబినేట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి




## స్థానిక ఎన్నికలపై
# హైకోర్టులో విచారణ

ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఇసి



హైదరాబాద్,జూన్23:
ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

## ఉజ్జయిని మహంకాళి
# బోనాలకు ఆహ్వానం

- సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు
- 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన



## హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

- నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం
- నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్
- వాతావరణ విభాగం హెచ్చరిక



**హైదరాబాద్,జూన్ 23:**
హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

హైదరాబాద్,జూన్23 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .

బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

# నార్సింగిలో డ్రగ్స్ కలకలం

## భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్,జూన్23:

హైదరాబాద్ నార్సింగిలో డ్రగ్స్ కలకలం రేపాయి. సోమవారం టీ న్యాబ్, నార్సింగి పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. టీ న్యాబ్ తో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన నార్సింగి పోలీసులు రూ. 30 లక్షల విలువజేసే ఎక్టసి పిల్స్, కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్లో ఒక నైజీరియాన్ సహా ఇద్దరు లోకల్ పెడ్లర్స్ ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు మణికొండలోని ఓ లగ్జరీ ఎ÷–లాట్ లో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడుల్లో పట్టుబడ్డ ముఠా గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. విస్డం ఒనేకా, మణికొండ కి చెందిన గోపిశెట్టి రాజేష్, వెస్ట్ గోదావరికి చెందిన బొమ్మ దేవర వీరరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు. పోలీసుల అదుపులో ఉన్న నైజీరియన్ నకిలీ పాస్ పోర్ట్ తో హైదరాబాద్ లో ఉంటున్నట్లు తెలిపారు పోలీసులు. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు పోలీసులు.మొయినాబాద్ పరిధి అజీజ్ నగర్ లోని ఫాం హౌజ్ లో మే 29న నిర్వహించిన రేవ్ పార్టీకి ఇదే ముఠా డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించారు పోలీసులు.మే 31న మంగళగిరి లో ఫణి రాజ్ అనే వ్యక్తికి 15 గ్రాముల కొకైన్ సరఫరా చేసారని.. ఈ ముఠా నుంచి డ్రగ్స్ కొన్నవారిని గుర్తించామని తెలిపారు పోలీసులు.

# ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో కీలక నిర్ణయం

హైదరాబాద్,జూన్23: చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినెట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా

కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం

రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

## జిల్లాల పర్యటనకు మీనాక్షి నటరాజన్ నిర్ణయం

## గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై సమీక్ష

హైదరాబాద్,జూన్23: ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర

వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు.

నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

# రైతుభరోసా నిధుల విడుదలతో రైతుల్లో ఆనందం

## ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల

## నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు

## డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,జూన్23: రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే

బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# ఉప ఎన్నికల్లో సత్తా చాటిన ఆప్

## గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ

## కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్

## రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్




న్యూఢిల్లీ,జూన్ 23(ఆర్ఎన్ఎ): గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్పలేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు. పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు, భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు.

ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

------

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు

వాషింగ్టన్,జూన్ 23: ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు.

రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో

పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు.

జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు.

----------------

# ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు

టెలీఅవివ్,జూన్23: ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది.

ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్,

ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్టు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్టు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

# ఎన్టిపిసి రామగుండంలో ముగిసిన రాజ్ భాష హిందీ అర్థ వార్షిక సమావేశం







జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థల మధ్య హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నగర రాజభాషా కార్యాన్వయన సమితి (టోలిక్) అర్ధవార్షిక సమావేశం ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ విభాగం ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టి) చందన్ కుమార్ సమంత అధ్యక్షత వహించారు.

సమావేశంలో ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ %-% కార్యాన్వయన విభాగపు అనిర్బన్ కుమార్ విశ్వాస్ హాజరై, రాజభాషా విధానాలపై విశ్లేషణాత్మకంగా మాట్లాడారు. ఆయన భవిష్యత్తులో అమల్లోకి రానున్న మార్పులపై స్పష్టతనిస్తూ, కార్యాలయాల్లో హిందీ భాష వినియోగాన్ని మరింతగా పెంపొందించాల్సిన అవసరాన్ని సూచించారు.

వివిధ కార్యాలయాల నుండి వచ్చిన ప్రతినిధులు తమ తమ సంస్థల్లో హిందీ అమలుపై నివేదికలు సమర్పించగా, వాటిని సమంత మరియు విశ్వాస్ సమీక్షించారు.
ఈ సందర్భంగా చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ, "హిందీ అన్ని భాషల మధ్య సంబంధ బంధంగా నిలుస్తుంది. హిందీ అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్, వార్షిక కార్యాచరణ పటాన్ని రూపొందించాలి. అంతేకాదు, పోటీలు, శిక్షణ శిబిరాలు, సమావేశాలు, కవిసమ్మేళనాలు వంటి కార్యక్రమాలను వ్యవస్థాబద్ధంగా నిర్వహించాల్సిన అవసరం ఉంది," అని పేర్కొన్నారు. ఆయన భాష ఒక భావప్రకటన సాధనంగా ఉందని స్పష్టం చేశారు.

సమావేశం ముగింపు సందర్భంగా, హిందీ అభివృద్ధిలో ప్రతిష్టాత్మకంగా పని చేసిన మూడు కార్యాలయాలను ఘనంగా సత్కరించారు.

మొదటి బహుమతి %-% ఎస్.బి.ఐ బ్యాంక్, ఈ బహుమతిని ప్రాంతీయ అధికారి రవీంద్ర కుమార్ తన బృందంతో కలిసి అందుకున్నారు.

రెండవ బహుమతి %-% యూనియన్ బ్యాంక్, ఇది ఉపమండలాధికారి డి. అప్పార్నా రెడ్డి తన బృందంతో కలిసి స్వీకరించారు.
మూడవ బహుమతి %-% ఎన్టీపీసీ, ఇది మానవ వనరుల అధిపతి బిజయ్ కుమార్ శిక్దార్ తన బృందంతో కలిసి స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో 30 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో రాజభాషా విభాగం బంగారు జయంతి వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన హిందీ సంపుటి (కవితలూ, వ్యాసాల సమాహారం) ఆవిష్కరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

### ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-22(అక్షరం న్యూస్)
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలోని చిప్పలపల్లి, చీకోడ్ గ్రామంలో రైతులతో కలిసి సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి
కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీఅని,. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి నుండి ఈనాటి రేవంత్ రెడ్డి గారి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు.
తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆమేరకు గత ఆరు రోజులుగా నిధులను జమచేస్తూనే ఉంది అని,. ఇప్పటి వరకు 66 లక్షల 19 వేల మంది రైతులకు ఒక కోటి 26లక్షల ఎకరాల సాగు భూములకు రైతు భరోసా నిధులు అందడంతో రైతన్నలు సంబురపడుతున్నారని తెలిపారు
రాష్ట్రంలోని దాదాపు 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయ్యాయి అన్నారుబిఅలాగే రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ది చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారుబిఈ కార్యక్రమంలో చిప్పలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీను చికోడు గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పు రమేష్ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు చిప్పలపల్లి, చీకోడు గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారుబి

# దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత శ్యామ ప్రకాశ్ ముఖర్జీ..!

## బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనగామ, ఎన్టీపీసీ మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి లికందుల సంధ్యారాణిలి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్నిప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారు దేశ భద్రత, సమగ్రత కోసం తన ప్రాణాలు అర్పించిన గొప్ప నేత. 'ఒక దేశం %-% ఒక జెండా %-% ఒక రాజ్యాంగం' అనే నినాదంతో ఆయన చేపట్టిన పోరాటం భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచింది. కాశ్మీర్‌లో ప్రత్యేక హోదా వ్యతిరేకంగా, దేశంలో సమానత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి గర్వకారణం.

ఇప్పటి తరానికి ఆయన త్యాగాలు తెలుసుండాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. పర్యావరణ పరిరక్షణ ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనవాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనదే. మొక్కలు నాటడమే ఆయన బలిదానాన్ని స్మరించుకోవడానికి ఒక సముచిత మార్గం," అని పేర్కొన్నారు.



కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పార్టీ శ్రేణులను సంధ్యారాణి ప్రత్యేకంగా అభినందించారు...

ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,ఎన్టీపీసీ మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ అర్చకులు శ్రీనివాస్ శర్మ గుండెబోయిన వెంకటయ్య ,
పోలేరాజు, సిహెచ్ కనకరాజు ,జనగామ సాయిలు,
తడగొండ నర్సయ్య ,
మచ్చ విశ్వాసు, బండారి శ్యామ్, ఇరుగురాల శివకుమార్, ఓంకార్ భరత్ క్యాదశి శంకర్,కుడుముల సంజు, ,సిలివేరు అంజి, తోట కుమార్ స్వామి, గుండెబోయిన పృధ్వి రాజ్, కొమురవెల్లి విశ్వనాథ్, దండి అరున్ కుమార్, గుండెబోయిన సంతోష్,పల్లికొండ ప్రశాంత్,కుమ్మరి నరేష్,దామరకొండ గణేష్,కాల సుమన్,ఈదునూరి శ్రీకాంత్,బొగే నారాయణ,సంతోష్,మెరుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వివిధ డివిజన్ల లో ముమ్మరంగా కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు








జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణం ఉన్న రెండు ఇంకుడు గుంతలను , నగర పాలక సంస్థ కార్యాలయం వెనుక మరో ఇంకుడు గుంతను శుభ్రం చేసి పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి తీసుకువచ్చారు. అలాగే మురుగు 27, 49 , 50 డివిజన్ లలో ప్రవహిస్తున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఫ్లెక్సీ బోర్డు ఎదుట నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది " సెల్ఫీ" లు దిగారు . నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడంతో పాటు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేస్తామని నగర పాలక సంస్థ సిబ్బంది , మెప్మా సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార స్వామి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా సి ఓ లో శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం మద్దిరాల గ్రామాల్లో ఇందిరమ్మ మోడల్ హౌస్ పరిశీలన




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నగర పాలక సంస్థ వార్డు అధికారులు సోమవారం అంతర్గా%శీ% , మద్దిర్యాల గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ మోడల్ హౌజ్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గ్రౌండింగ్ చేయడంలో కీలక భాద్యతలు నిర్వర్తించే వార్డు అధికారులకు అవగాహన కల్పించడానికై ఈ ఎక్స్ పోజర్ విజిట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసే విధానాలను వారికి ఆయన వివరించారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హన్మంత రావు నాయక్ , గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి ఎ . ఇ భవనేశ్వరి , వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయ వృద్ధులకు కొండంత అండగా భరోసా

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
నిస్సహాయులకు కొండంత అండగా భరోసా స్వచంద సంస్థ నిలుస్తోంది. సోమవారం స్థానికులు పల్లికొండ రాజేష్ సూచన మేరకు భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమ ఆధ్వర్యంలో రామగుండంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పలు వీధులకు చెందిన నిరుపేద నిస్సహాయ వృద్ధులకు, నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మీకు ఎలాంటి ఆపద వచ్చినా మాకు తెలియజేయండని, అన్ని రకాలుగా అండగా ఉంటామని నిస్సహాయ వృద్ధులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్ తో పాటు భరోసా స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ నసీమ, డైరెక్టర్ రబ్బాని, సంఘ సేవకులు జమీర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**పోలేపల్లి గ్రామంలో భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి**
**మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (అక్షరం న్యూస్)**

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటీ కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టా భూమి సేకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలని అన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టా భూముల రైతులతో పలుమార్లు చర్చలు జరిపి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమి పట్టాదారులకు అందించాల్సి ఉంటుందని అన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవెలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా ముంపు పెరుగుతుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ శాఖలతో ఫాలో అప్ అవుతూ త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హై వే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్.పిసి.- 2025 పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ డా.



### జూలై 1 నుంచి విద్యార్థుల కోసం పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం

**ఖమ్మం (అక్షరం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్.పిసి) 2025 పోస్టర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కలెక్టరేట్ లో సోమవారం ఆవిష్కరించారు. నేషనల్ గ్రీన్ కోర్ ఈ పోస్టర్ రూపొందించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాలని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.

“%నూా=×ు – ంష్ట్రవ ఔుం శీట ూఱటవ%” అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.పి.సి. పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (సిఎస్ జి) నిర్వహిస్తోందని, ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉందన్నారు. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయన్నారు.

1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. ఎకోమిత్రంయాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యమవుతుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదని అదనపు కలెక్టర్ అన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్.ఎస్.పి.సి. పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల బాగస్వామ్యం ఆశిస్తున్నామన్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందని,

వివరాలకు:%ష్ట్రజూం://వఔశీఎఔ్‌తీఖఎ.ఖజూజూ/అంజూఎ% సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్, సిఎంఓ రాజశేఖర్, అకడమిక్ అధికారి రామకృష్ణ, జిసిడబ్ల్యుఓ తులసి, వివిధ మండలాల ఎంఇఓ లు పాల్గొన్నారు

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి.



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం (అక్షరం న్యూస్)**

ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు.

ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి. హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహశీల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్ఓ ఎ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ లోఘనంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-22(అక్షరం న్యూస్)**

డా,, శ్యామ ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాలతో నివాళు లు అర్పించారు తదనంతరం శివాలయం వద్ద మొక్క ను నాటి శ్యామ ప్రకాష్ ముఖర్జీని స్మరించుకుంటు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన దివస్ ను స్మరించుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు

నాడు శ్యాంప్రసాద్ ముఖర్జీ కన్న కలలను నేటి ప్రధాని నరేంద్ర మోదీ 370 జీవోను రద్దు చేసి నెరవేర్చారని గుర్తు చేశారు బీజేపీ వ్యవస్థాపకుడు శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ నేటి తరానికి చెందిన రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుల ని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,మెరుగు అంజగౌడ్, శ్రీనివాసా రావు, కరెడ్ల రమేష్ రెడ్డి, గోపీ, దీటి సత్తయ్య , మేంగని మహేందర్, మీసా శంకర్,కోల కృష్ణా, ఓరగంటి సత్యం, మహేష్, వరి వెంకటేష్, కాసొడి రమేష్, గణేష్, పున్నం అనిల్, బుర్ర శ్రీను,మద్ధికుంట రమేష్, ఆకాష్,మీసా శ్రీనివాస్, కామిటికారి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమం.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూన్ 23,అక్షరం న్యూస్.**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి గ్రామంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయ వాదమే పునాదిగా, భారతీయ సనాతన ధర్మరక్షణే ధ్యేయంగా, భారతీయ జన సంఘ్ ను స్థాపించిన మార్గదర్శి డాక్టర్ శ్యామప్రసాద్ అని అన్నారు. అఖండ భారతమే ఆదర్శంగా దేశ ప్రజల సంఘటితమే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ను కొనియాడారు, చాలా మంది యువకులకు స్ఫూర్తి ఇచ్చిన మహనీయుడని, పటిష్ట జాతీయ భావజాల నిర్మాణమే పరమావధిగా తన జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్య శీలిగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి, ప్రభారి కమని రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, మల్కా భాగ్యలక్ష్మి, కొమ్మిడి రాజేందర్ రెడ్డి,నల్లవేల్లి బాలకృష్ణ, ఈర్ల ప్రశాంత్, మానుపటి బాలకృష్ణ, కరెంగుల అజయ్, ఐలవేని సంతోష్, ఈర్ల హరీష్, అనిల్ , కోడి సాయికుమార్, అభి, కట్టగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### శుద్ధ త్రాగునీటి ప్లాంటుకు దరఖాస్తు.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూన్ 23, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు శుద్ధ త్రాగు నీరును అందించేందుకు వాటర్ ప్లాంటుకు అనుమతి ఇవ్వాలని క్లబ్ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ కు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం రోజు వినతి పత్రాన్ని అందచేశారు. పూసాల లో ప్రజలకు అతి చౌకగా శుద్ధి చేసిన మంచి నీరును అందించే ప్లాంటుకు గతంలో షెడ్డు నిర్మాణం జరిగిందని,అదే షెడ్డులో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం ద్వారా త్వరలో శుద్ధ జల ప్లాంటు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, జూపల్లి తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అఖండ భారతమే ఆదర్శంగా, ప్రజల సంఘటిత శక్తి కర్మశీలి డాక్టర్. శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీ ప్రసాద్ రావు**

**హన్మకొండ జిల్లా/దామెర మండలం/అక్షరం న్యూస్:**
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను, ఆశయాలను స్మరించుకుంటూ పరకాల నియోజకవర్గం దామెర మండల్ దుర్గంపేట గ్రామంలో దామర మండల బీజేపీ నాయకులతో కలిసిచిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ రావు.ఈ సందర్భంగా కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయవాదమే పునాదిగా, సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా భారతీయ జనసంఘ్‌ను స్థాపించిన మార్గదర్శి, అఖండ భారతమే ఆదర్శంగా, ప్రజల సంఘటిత శక్తే సిద్ధాంతంగా పనిచేసిన కర్మశీలి "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేగా" అనే నినాదంతో దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు అర్పించిన ధైర్యశాలి, జీవితాంతం హైందవ సాంస్కృతిక వికాసం కోసమే కృషి చేసిన నిత్య చైతన్యశీలి అని అన్నారు. వారు స్వతంత్ర భారతదేశ తొలి పరిశ్రమల మంత్రిగా, జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక హెూదా వ్యతిరేకిస్తూ పోరాటం చేసిన ఆయన, 1953లో అనుమానాస్పద పరిస్థితుల్లో జైలు లో ప్రాణాలు కోల్పోయారు. డాక్టర్ ముఖర్జీ గారు 'ఏక్ బిధాన్, ఏక్ నిషాన్, ఏక్ ప్రధాన్' అనే సూత్రంతో దేశానికి ఒకే చట్టం, ఒకే ప్రధాని, ఒకే జెండా ఉండాలని గళమెత్తారు. ఆయన ఆశయాలే నేటి భారతీయ జనతా పార్టీకి మార్గదర్శక శక్తిగా నిలుస్తున్నాయన్నారు. విద్యావేత్తగా, చిన్న వయసులో కలకత్తా యూనివర్సిటీ ఉపకులపతిగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకునిగా, అంతర్జాతీయంగా మయన్మార్, శ్రీలంక, కంబోడియా, నేపాల్‌లతో సంబంధాల బలోపేతానికి కృషి చేసిన విదేశాంగ విశ్లేషకునిగా, నూతన ఆసియాకు నూతన దిశ'నిచ్చిన ధీశాలిగా వారి పేరు నిలుస్తుందని అన్నారు. వారి ఆలోచనలు వారి స్ఫూర్తి నేటి యువతరనికి ఎంతో ఆదర్శనీయమైనవి, ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత కోసం యువత పనిచేయాలని అన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వీరి త్యాగాలను మరవం, వారి ఆశయాలను కొనసాగించడమే వారికీ మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. నేడు వారి వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడు ఆశయాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించడం జరిగింది.అనంతరం దుర్గంపేట గ్రామ ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల వికసిత్ భారత్ అమృతకాలంలో భాగంగా అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో ఒక మొక్కను నాటడం జరిగింది. అదేవిధంగా ప్రతి బూత్ పరిధిలో 11 మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు



వేల్పుల రాజ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గంగిడి బుచ్చిరెడ్డి , శక్తి కేంద్ర ఇంచార్జి గోగుల సమ్మిరెడ్డి , గండు పరశురామ్ , మండల ఉపాధ్యక్షులు మనోజ్ రెడ్డి , బీజేవైయం సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్.చెల్పూరి శ్రీను .షేర్ల రాజు దాసరి రాజు పత్తి రమేష్ గండు రాజు చిల్ల అశోక్ మోతె రాజబాబు దాసి శ్రీనివాస్ గునిశెట్టి శివ గండు హరీష్ విఘ్నేష్ సారంగం చెల్పూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంను జయప్రదం చేయాలి



**జనగామ జిల్లా/రఘు నాదపల్లి, జూన్ 23:**
మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న చేపట్టిన హైదరాబాద్ లోని చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంను జయప్రదం చేయాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల యూనియన్ రాష్ట్ర నాయకుడు రాపర్తి రాజు అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మల్లేశంకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యకుడు ఉమ్మగోని రాజేష్, సత్యనారాయణ, కొయ్యడ భిక్షపతి. రా పోలు రాజ్ కు మార్, హజ్మత్, నల్ల రాజయ్య, నాగేష్, రాములు, రేణుక, వెంకటలక్ష్మి, లాల్సింగ్ ప్రభాకర్, కుమారస్వామి. లక్ష్మణ్, సంజీవ్, కర్రె రవి. స్వామి. శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయంలోనే నూతన రోడ్లు

**మండలాలను అనుసంధానం చేస్తూ నూతన డబల్ రోడ్డు నిర్మాణాలు.**
**ఎమ్మెల్యే విజయరమణ రావు.**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా),జూన్ 23, అక్షరం న్యూస్.**
ఎలిగేడు మండల కేంద్రం నుండి గర్రెపల్లి వరకు 6 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే డబల్ రోడ్డు పనులకు సోమవారం రోజు శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు గ్రామీణ రహదారులు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఎలిగేడు నుండి సుల్తాన్ పూర్ వరకు గర్రెపల్లి రోడ్డు వైపుగా రూపాయలు 6 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు నాలుగు పోలీస్ స్టేషన్ లను ప్రారంభించామని, త్వరలోనే సుగ్లంపల్లి నుండి ముప్పిరితోట వరకు డబల్ రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో ఏదాది లోపు గ్రామీణ రోడ్లు పూర్తి చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రజల మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, అర్షనాల వెంకటేశ్వర్ రావు, కోరకంటి వెంకటేశ్వర్ రావు, నర్సరీ సుధాకర్‌రెడ్డి, రమేష్ బాబు, బూర్ల సత్యం, సత్యనారాయణ, రమేష్, తిరుపతి, రాంచంద్రం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, ఎం.పి.టి.సీలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టానికి నారాయణ తూట్లు..

**నారాయణ విద్యా సంస్థలకు అధికారులు అండ..**
**ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలేవి..**
**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి..**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (అక్షరంన్యూస్)**
నారాయణ విద్యాసంస్థలఅనుమతి లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘిస్తూ స్టేషనరీ పేరుతో బుక్ స్టోర్ ను ఏర్పాటు చేసుకొని లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం సోమవారానికి ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ ఏడు రోజుల క్రితం నారాయణ స్టేషనరీ గోడౌను విద్యాశాఖ అధికారులు సీజు చేశారని అయినా దొడ్డిదారుల్లో బుక్స్ అమ్మకాలు కొనసాగిస్తున్నారని అన్నారు.నారాయణ పాఠశాలకు ప్రైమరీ సెక్షన్ కి అనుమతులు లేకున్నా నిబంధనలను తుంగలో తొక్కి విద్య హక్కు చట్టానికి నారాయణ విద్యాసంస్థలు తూట్లు పొడుస్తున్నాయన్నారు అధిక ఫీజులు అసలుచేస్తూ విద్యార్థి తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమావస్తులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేద వర్గాల విద్యార్థులకు 25% ఫీజ్ రాయితీ ఇవ్వాలని ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు. నిబంధనలను తుంగలో తొక్కి తమస్థానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్లుగా వ్యవహరించడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు .మాకు ఎలాంటి అనుమతులు లేకపోయినా మేము నారాయణ విద్యాసంస్థలను జిల్లాలో నడిపిస్తామని. మాకు జిల్లా విద్యాశాఖ అధికారులు అండదండలు ఉన్నాయని అనడంలో అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి నారాయణ విద్యాసంస్థలపై విచారణ జరిపించి అనుమతుల్లేనటువంటి నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పవన్ గోపి హరికృష్ణ విజయ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ...

# ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములును

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**.ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ బి.రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూన్ 23 (అక్షరంన్యూస్)**
ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ... ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములునుభద్రాచలంలో ది.29.06, 2025న, దుమ్ముగూడెంలో 30,06, 2025న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనిప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఏ బి.రాహుల్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కొరకు ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు ఉచిత కంటి శస్త్ర చికిత్సశిబిరములు ఆదివాసీ గిరిజనుల, పేద ప్రజల సంక్షేమం కోసం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి నందు ది.29.06, 2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడుతున్నవి. ఈ ఆరోగ్య శిబిరములకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసరు బి.రాహుల్ విడుదల చేస్తూ, వైద్య ఆరోగ్యశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరములలో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలం కు చెందిన డా"వి. జయభారతి స్త్రీల వైద్య నిపుణురాలు డా"యం. మధుమోహన్ రెడ్డి- సర్జికల్ అంకాలజిస్టు, డా"పి. ప్రజ్ఞా-గైనిక్ అంకాలజిస్ట్ నిపుణులైన వైద్యులచే నిర్వహించబడునని, మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరములు, అవసరమైన వారికి కేటరాక్ట్ కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడునని, సహకారం అందించిన ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ భద్రాచలం కి రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా"ఎస్. ఎల్. కాంతారావు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందించబడునని, ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా"ఎస్.ఎల్.కాంతారావు, డా" ఆర్. చైతన్య– డిప్యూటి డిఎం %అ% హెచ్చ్, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి.రాజారెడ్డి, వి. కామేశ్వరరావు, కె. అబ్రహం, గట్టు వెంకటాచారి, నక్కా వెంకన్న యాదవ్, డా"భాను ప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయండి.. ఏఓ ఎండి తాజుద్దీన్



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ తల్లాడ (అక్షరంన్యూస్)**
తల్లాడ మండల రైతు సోదర మరియు సోదరీమణులకు వ్యవసాయ శాఖ అధికారి ప్రకటనలో తెలుపుతూ..నేడు 24-06-2025 మంగళవారం సాయంత్రం 5:00 గంటలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రైతుభరోసా పథకం ద్వారా లబ్ది పొందిన రైతులతోముఖా ముఖి కార్యక్రమం కలదని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమం తల్లాడ ,కుర్నవల్లి మరియు మల్లారం రైతువేదికలలో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారంగా జరుగుతుందని ఆయన అన్నారు.కావున తల్లాడ మండలంలోని రైతులు, రేపు అనగా(24-06-2025) మంగళ వారం సాయంత్రం 5:00 గంటలకు, లిఠల్లాడ, మల్లారం మరియు కుర్నవల్లి రైతు వేదికలలోలి తప్పనిసరిగా హాజరై,ఈ కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేయాలి ఏఓ ఎండి తాజుద్దీన్ కోరారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 23 అక్షరం న్యూస్**

ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను పకడ్బందీగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఎరువుల లభ్యత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జిల్లాలో పెంచెందుకు వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు పట్ల ఆసక్తితో ముందుకు వచ్చిన రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని, సబ్సిడీ, డ్రిప్ ఏర్పాటు, మొక్కలు నాటడం త్వరితగతిన జరిగిపోవాలని, రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు, రైతులకు సబ్సిడీ త్వరితగతిన అందించాలని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ లక్ష్యం చేరుకునేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 880 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు రైతులు ముందుకు వచ్చారని, వీరికి అవసరమైన మంజూరు ప్రక్రియ త్వరగా అందించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ పంట దిగుబడి చాలా అద్భుతంగా వస్తుందని, రైతుల వద్ద నుంచి కంపెనీ ప్రతినిధులు కొనుగోలు చేస్తున్నారని, ప్రస్తుత సీజన్ లో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ పంట దిగుబడి వస్తుందని అంచనా వేసామని తెలిపారు. లక్ట్రానిక్ మీడియా, కేబుల్ ఛానల్ లలో ఆయిల్ పంప్ పంటలు సాగు చేస్తున్న రైతులకు వస్తున్న ఆదాయం వివరాలతో మంచి ప్రోగ్రామ్ ప్రసారం అయ్యేలా చూడాలని అన్నారు. 100 ఎకరాల వరకు ఒకే ప్లేచ్ లో రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేస్తే కంపెనీ ప్రతినిధులు ఆయిల్ మిల్ ఏర్పాటు చేస్తారని అన్నారు.10 ఎకరాల కంటే ఎక్కువ భూములు ఉన్న రైతులను ముందు టార్గెట్ చేస్తూ వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారికి లక్ష్యాలను కేటాయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖకు సూచించారు. వర్షా కాలంలో రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో పెట్టుకోవాలని, ప్రతి మండల కేంద్రం పరిధిలో ఎప్పటికప్పుడు ఎరువుల స్టాక్ వివరాలను



పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి రైతు వేదిక వద్ద రేపు సాయంత్రం 5 గంటలకు జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి కనీసం 300 మంది రైతులు పాల్గోనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 23 అక్షరం న్యూస్**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తోలి కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సి.హెచ్. లక్ష్మీ సర్వే నెంబర్ 80 లో 2 ఎకరాల భూమి 1994 లో ప్రభుత్వం కేటాయించిందని, దీనికి రైతు బంధు, పట్టా పుస్తకం రాలేదని, తనకు రైతు భరోసా ఇప్పించాలని, భూ పట్టా హక్కులను భూ భారతి ఆన్ లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ రామగిరి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన ఎం. సదయ్య సర్వే నెంబర్ 47 గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమిని సాగులో ఉంటున్న మాకు మోకా సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కమాన్ పూర్ మండలం సిబ్బితం గ్రామానికి చెందిన పులిపాక చుక్కమ్మ తన భర్త చనిపోయాడని , తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పి.డీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన కే.రాజయ్య తమ గ్రామంలో ఉన్న తన భూమిలో నూతన బోర్ వెల్ వేసేందుకు అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా భూగర్భ జలాల అధికారిక రాస్తూ పరిశీలించి వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో ంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రజక దేవాలయాలకు నిధులు ఇవ్వాలని ఎంపీకి వినతి పత్రం



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 23(అక్షరం న్యూస్)**

రజకుల ఆరాధ్య దైవమైనమడేలేశ్వర స్వామి దేవాలయాలకు నిధులు కేటాయించాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరుకుమార్ ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కమిటీతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న రజకుల కులదైవమైన మడేలేశ్వర స్వామి దేవాలయాలకు, రజక కమ్యూనిటీ హాల్స్, ప్రహారీ గోడల నిర్మాణాలకు ఎంపీ కోటా కింద వచ్చే నిధులను కేటాయించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేయడం జరిగిందని దానికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సెప్టెంబర్లో వచ్చే నిధుల నుండి కేటాయిస్తానని హామీ ఇచ్చారని, రజకుల సమస్యలు ఏమైనా పరిష్కరిస్తానని, నాయీబ్రాహ్మణులకు కూడా వారి వృత్తికి సంబంధించి పరికరాలకు కూడా నిధులు కేటాయిస్తానని. కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచకొండ కొమురయ్య రాష్ట్ర కార్యదర్శి రాపాల శంకర్, ఎస్సీ సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిర పర్శరాములు పాల్గొన్నారు

## ఆపరేషన్ కగార్ నరమేధాన్ని ఆపి-శాంతిచర్చలు జరుపాలని ఈనెల 25న వరంగల్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**....చిలుక శంకర్ జిల్లా నాయకులులి లిసిపిఐ(ఎం-ఎల్)న్యూ డెమోక్రసీలి**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షర న్స్**

ఎన్టీపీసీ ఐ ఎఫ్ టి యు ఆపీసు కార్యాలయంలో సోమవారం మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ..సి.పి.ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ లో ఈనెల 25న జరిగే "రాష్ట్ర సదస్సు" ను విజయవంతం చేయాలని కోరుతూ.. "వాల్ పోస్టర్ల"ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సి పి ఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కా? చిలుక శంకర్, కా? బి బుచ్చన్న మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న ఆదివాసీ నరమేధాన్ని ఆపాలని ఆదివాసులకు అండగా పోరాడుతున్న మావోయిస్టు లను అత్యంత దారుణంగా హత్యలు చేయడం బాధాకరమన్నారు, అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పోరేట్ సంస్థలకు అప్పగించడానికి, మార్చి 2026 కల్లా దేశంలో మావోయిస్టులను ఏరువేత కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రభుత్వం బి ఎస్ ఎఫ్, మిలటరీ, బలగాలను చత్తీస్గఢ్ కర్రెగుట్ట అడవులలో కూంబింగ్ చేస్తూ దొరికిన వారిని దొరికినట్టుగా అతి కిరాతకంగా చంపుతున్నారని అన్నారు, వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీ తో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగు "సదస్సు" కు ప్రజలు ప్రజాస్వామికవాదులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసి ఎన్టీపీసీ టౌన్ నాయకులు దుర్గం రవీందర్, ఒర్స్ సుధాకర్, గుడెల్లి కుమార్,దాసారపు చిరంజీవి, మదూకర్, కుమారస్వామి, రాజేష్, గజెందర్. లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బి ఎం ఎస్ లోకి చేరిన ఎన్టిపిసి కార్మిక నాయకుడు బండారి కనుకయ్య



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఇటీవల ఐఎన్టీయూసీకి రాజీనామా చేసిన ఎన్ టి పి సి కార్మిక నాయకుడు నేతకాని మెహర్ సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండారి కనకయ్య బి ఎం ఎస్ లో చేరారు. ఎన్టిపిసి రామగుండంలో జరిగిన అఖిల భారత బి ఎం ఎస్ మహాసభల సందర్భంగా ఆయన బిఎంఎస్ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఆయనను బిఎంఎస్ లోకి రాష్ట్ర కేంద్ర నాయకులు సాదరంగా ఆహ్వానించారు.జాతీయ ఎస్సీ కమిషన్ గౌరవ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సెంట్రల్ ఎన్బీసీ సభ్యులు ఎస్. మల్లేశం ఎన్టీపీసీ కేంద్రంలోనిబీఎంఎస్ ఆల్ ఇండియా ఎన్టీపీసీ సంఘటన్ అధ్యక్షులు రాథోడ్ ఆయనకు శాలువా కప్పి బి ఎం ఎస్ లో చేర్చుకున్నారు. వెంటనే ఆయనకు ఒక కార్మిక రంగంలో ఉన్న అనుభవం దృష్ట్యా తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా,రామగుండం తెలంగాణ యూనిట్లకు ప్రకటించారు. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న సాగర్ రాజు రిజైన్ చేశారు. బి ఎం ఎస్ లో తనకు సముచిత స్థానం ఇవ్వడం పట్ల బండారి కనుకయ్య నాయకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

లిలి2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు నాటవద్దు

లిలివన మహోత్సవం, ప్రోటోకాల్ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 23 అక్షరం న్యూస్బీ

వనమహోత్సవం కార్యక్రమం క్రింద మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు

సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వన మహోత్సవం, ప్రోటోకాల్ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వన మహోత్సవం కార్యక్రమం క్రింద మన జిల్లాలో ప్రస్తుత సంవత్సరం 30 లక్షల పైగా మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించామని అన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి శాఖ ఎక్కడ మొక్కలు నాటుతున్నామో స్థలాల ఎంపిక వచ్చే సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మొక్కలు నాటడం తో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్, కర్ర మొదలైన



ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శాఖ మొక్కలు నాటే స్థలం ట్యాగ్ చేసి పెట్టుకోవాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో లక్ష్యం చేరుకునేందుకు అవసరమైన మేర గుంతల తవ్వకం పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మన మహోత్సవం కార్యక్రమం క్రింద సర్వైవల్ రేట్ అధికంగా ఉండే మొక్కలు నాటడానికి ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని అన్నారు. వార్డు అధికారులు తమ వార్డు పరిధిలో మొక్కలు నాటడం వాటి సంరక్షణకు బాధ్యతలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రోటోకాల్ కింద ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరిని ఆహ్వానించారో వివరాలతో కూడిన నివేదికను ప్రతి శాఖ అందించాలని కలెక్టర్

## గ్రామాల్లో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించాలి

**– జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూన్ 23:**



మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రతి గ్రామాన 'రైతు భరోసా' సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ పిలుపునిచ్చారు. రైతు భరోసా నిధుల జమ రేపటితో పూర్త కావస్తున్న ఈ నేపథ్యంలో వేడుకలు జరపాలని ఆమె కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను రాజు చేయాలనే సద్దిద్దేశంతో రైతు భరోసా 12 వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని వారన్నారు

## టియుసీఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డి శ్రీనివాసరావు ఎన్నిక..

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**

నిజామాబాదులో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జరిగాయి. 21 బహిరంగ సభ కార్మిక ప్రదర్శన జరిగింది. 22వ తేదీన ప్రతినిధుల సభ జరిగింది.ఈ మహాసభలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఇండియా( టియుసీఐ)తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా తల్లాడ మండలం మల్లవరం గ్రామానికి చెందిన డి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభ కార్మిక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలపై సుదీర్ఘంగా చర్చ జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు పైకార్మిక వర్గం మరింతగా పోరాడాలని ఐక్య ఉద్యమాలు నిర్మించాలని బలమైన కార్మిక పోరాటాలతోనే మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు అడ్డుకట్ట వేయగలుగుతామని వారు పిలుపునిచ్చారు. మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారుడిమాండ్ చేశారు. ఇరాన్ పై అమెరికా అండతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది వారన్నారు.కగార్ పేరుతో ఆదివాసీ గిరిజనులపై కొనసాగిస్తున్న నర మేదాన్ని నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది. జూలై 9 న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



# దేశ సమైక్యత కోసం తపించిన మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**– బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు.**

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 23(అక్షరం న్యూస్)**

దేశ సమైక్యత కోసం తపించిన ఆ మహానేత డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అన్నారు. సోమవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివాస్) సందర్భంగా దేశ ఐక్యత కోసం పరితపించిన ఆ మహానేతకు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ ఆధునిక భారతదేశపు గొప్ప జాతీయవాది, రాజనీతిజ్ఞుడు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6 కలకత్తాలో జన్మించారు. 1921 లో శ్యామా ప్రసాద్ ముఖర్జీ ప్రెసిడెన్సీ కళాశాల నుంచి ఇంగ్లీష్ లో బి.ఎ. పట్టభద్రుడయారు. 1937–41 మధ్య కృషక్ ప్రజా పార్టీ – ముస్లిం లీగ్ సంకీర్ణ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నారు. హిందువుల ప్రతినిధిగా హిందూ మహాసభలో చేరి, 1944లో హిందూ మహాసభ అధ్యక్షుడయారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినపుడు ఆయన కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి అయ్యారు. లియాకత్ అలీ ఖాన్ తో కుదుర్చుకున్న ఒప్పందంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ 1950 ఏప్రిల్ 6 మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1951 అక్టోబర్ 21న భారతీయ జనసంఘ్ పార్టీ ఏర్పాటు చేసి, ఆ పార్టీకి అధ్యక్షుడయ్యారు. భారతదేశంలో జమ్మూ కాశ్మీర్ విలీనం కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన ఏకైక రాజకీయ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని తెలిపారు. 2019 డిసెంబర్ 6న జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే రాజ్యాంగ అధికరణం 370ని రద్దు చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయం సాకారమైందన్నారు. కాశ్మీర్ స్వయంప్రతిపత్తి రద్దు కోసం గురుజీ పోరాటాన్ని ప్రారంభించగా, శ్యామా ప్రసాద్ ముఖర్జీ ముందు తీసుకెళ్లారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ 'ఏక్ దేశ్ మే, దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషన్ నహీ చలేగా' ( ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలకు స్థానం లేదని) ఉద్ఘాటిస్తూ ఉధృతంగా పోరాడారు. భారత్ లో కాశ్మీర్ ను విలీనం చేయాలన్న పిలుపు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతిధ్వనించేలా శ్యామా ప్రసాద్ ముఖర్జీ పోరాడారు. ఆ రోజుల్లో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోకి ప్రవేశించడానికి అనుమతి అవసరం. ఈ ఆంక్షలను ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించి, అనుమతి లేకుండా ఢీల్లీ నుంచి కాశ్మీర్ లోకి ప్రవేశించేందుకు బయలుదేరి, కాశ్మీర్ లో అడుగు పెట్టగానే పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. జైలు గదిలో పరిస్థితులు సరిగా లేక ఆరోగ్యం క్షీణించి, సరైన వైద్యం అందకపోవడంతో వాతావరణ పరిస్థితులు, ప్రజల నుంచి దూరం కావడం వంటివన్నీ ఆయనను మానసికంగా, శారీరకంగా కుగదీశాయి. 1953 జూన్ 23 డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అనుమానాస్పద పరిస్థితుల్లో జైలులోనే మరణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లుగా పార్లమెంటులో 3 నుంచి 300 వరకు మన ప్రయాణం చాలా వరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వల్లనే సాధ్యమైంది. ఆయన విజ్ఞానాన్ని, అరమరికలు లేని తీరును, దృక్పథాన్ని ఆయన మిత్రులతో పాటు శత్రువులు మెచ్చుకున్నారు. భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ వినమ్ర పూర్వకంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు బోనగిరి రవి, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, కాదాసు నర్సయ్య, అశాడపు శ్రీనివాస్, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్, వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, మండల కార్యదర్శులు బసిరెడ్డి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్, మహిళా మోర్చా నాయకురాలు మేడవేని స్వరూప, కుంట స్వప్న, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, బీజేపీ నాయకులు అబ్బిడి లింగారెడ్డి, లింగాల శ్రావణ్, నల్లా కుమార్, వొద్దుల అశోక్, సిరికొండ రమేష్, దాసరి లక్ష్మీ నారాయణ, మల్లెత్తుల మహేష్, నాయకులు పాల్గొన్నారు.



# 69 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు..



**పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం..**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..**

**నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..**

**అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి రూరల్ జూన్ 23 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం పెద్దకల్వల, పెద్ద బొంకూరు, దస్తగిరిపల్లి గ్రామాల్లో సోమవారం రోజున రూ.69 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన గపెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్బంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. పార్టీలు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు మన ప్రజా ప్రభుత్వం దూరంగా ఉంటుందని అన్నారు. గత రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు నాయకులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిల్ల మల్లన్న, బండారి రామ్మూర్తి, దండనవేణి రాజేందర్, కలవేన మహేందర్, కరెంగుల రమేష్, ఆర్కూటి సంతోష్ యాదవ్, పెగడ రమేష్, సరోత్తం రెడ్డి, మిట్టపల్లి శ్రీకాంత్, మిట్టపల్లి కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి సుధాకర్ రెడ్డి, డా. రమేష్, చెవుల తిరుపతి, సలేంద్ర రాజయ్య, ఉప్పు కొమురయ్య, వినోద్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధానమంత్రికి పెన్షనర్ల మహా విజ్ఞాపన పత్రం సమర్పణ...




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 /వైరా (అక్షరంన్యూస్) పార్లమెంటులో తేదీ 25.03.2025న కేంద్ర ప్రభుత్వం పెన్షన్ రూల్స్ లో కొన్ని మార్పులు చేస్తూ...తేదీ 01.01. 2026 కు పూర్వం రిటైర్ అయిన పెన్షనర్లకు డి ఎ మరియు బెనిఫిట్స్ వర్తించకుండా చట్టం చేసింది. ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ అఖిలభారత రాష్ట్ర పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు మరియు మండల తహసీల్దార్ కార్యాలయాల ముందు నిరసన తెలియజేస్తూ వారి ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మహా విజ్ఞాపన పత్రం సమర్పించే కార్యక్రమాల్లో భాగంగా ఖమ్మం జిల్లా వైరా మండల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం పక్షాన వైరా తహసిల్దార్ కి మహా విజ్ఞాపన పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమం వైరా మండల శాఖ అధ్యక్షులు పి సత్యనారాయణ ధ్యక్షతన నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో టివి కృష్ణయ్య సూరి, కె. జగన్నాథరావు,ఎం వాసుదాసు, ఎస్ కె. వలిజాన్, ఎన్ పెంటయ్య జి. సుబ్బయ్య, సిహెచ్ ఎస్ వి ప్రసాద్,చల్లా కృష్ణారావు, సామినేని వెంకటేశ్వరరావు, కొంగర నాగేశ్వరరావు, జివి కృష్ణారావు, అరుణ, శారద, పిచ్చిరెడ్డి ,భోగేశ్వర రావు, పురుషోత్తం, కృష్ణంరాజు, సిహెచ్ కృష్ణారావు,ఎస్ కె బాజీ, రామకృష్ణ, ఎస్ కె పాషా, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావం తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలి ..

**రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు**

**ధాన్యం బోనస్ విడుదల చేయాలి ..**

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ వైరా (అక్షరంన్యూస్)**

ఖమ్మం:– ఖమ్మం జిల్లాలో తీవ్ర వర్షాభావంతో వేసిన పత్తి, ఇతర పంటలు విత్తనాలు మొలకెత్తలేదు అని, మొలకెత్తిన గింజలు తీవ్ర ఎండలతో ఎండిపోవడం జరుగుతుంది అని ప్రభుత్వం ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏబై వేల ఎకరాల్లో మొలకెత్తిన పత్తి పెసర దెబ్బతిన్నాయని అన్నారు. గత సంవత్సరం మిర్చి, పత్తి ధరలు లేక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత విత్తనాలు అందించాలి అని కోరారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రబీ సీజన్ ధాన్యం బోనస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లా లో రైతు రుణమాఫీ 50 శాతం పూర్తి కాలేదు అని, రెండు లక్షల రూపాయలు లోపు రుణమాఫీ పూర్తి కాలేదు అన్నారు, కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేసి , రైతు భరోసా, బ్యాంకు రుణం మంజూరు చేయాలని కోరారు, నకిలీ విత్తనాలు సరఫరా పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, రచ్చా నరసింహారావు బిక్కసాని గంగాధర్ ,దొడ్డపాటి నాగేశ్వరరావు, గుడూరు ఉమా, బిగ్గి రమేష్,, కోల్లెటి ఉపేందర్ , తోటకూర వెంకట నరసయ్య,తూళ్లూరు నాగేశ్వరరావు, ఎర్రబోయిన గోవిందరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్థిక సాయం... బ్యాగులను పంపిణీ చేసిన... పదవ తరగతి పూర్వ విద్యార్థులు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 /తల్లాడ (అక్షరంన్యూస్)**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెం నందు 1983 84 ఆర్థిక సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు సోమవారం ఆ పాఠశాల నందు పదో తరగతిలో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం నందు అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థిని విద్యార్థులకు పదివేల రూపాయలను విద్యార్థులు ప్రోత్సహించుటకు గాను అందజేశారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలలో నూతనంగా చేరిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ ను అందించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల గోపాలపేట నందు ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు పెన్నులు స్కేల్స్ రబ్బరు ను అందజేశారు.

## భూక్యా వీరభద్రం ని పరామర్శించిన తమ్మినేని వీరభద్రం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ వైరా (అక్షరంన్యూస్)**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ని వైరాలో తన నివాసంలో పరామర్శించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన అడిగి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకుడు కొంగర సుధాకర్ ఉన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం...





**ఖమ్మం0 స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (అక్షరంన్యూస్)**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఖమ్మం మేర యువ భారత్, అధ్వర్యంలో జాగృతి యూత్ అసోసియేషన్, హ్యూమన్ రైట్స్ కన్జర్వేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వారు ఖమ్మం, రఘునాథపాలెం మండలం తెలంగాణ బీసీ వెల్ఫేర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా యోగ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెరువు మాదారం మరియు దానివాయిగూడెం బీసీ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్స్ గ్రేట్ వన్ డి.శ్రావణి, జి.నాగమణి, వారు మాట్లాడుతూ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదన చేశారనీ, ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారనీ, యోగా అనేది మానవులకు మంచే కలుగజేస్తుందని, యోగ ప్రతిరోజు చేయడం వలన జీర్ణ వ్యవస్థ రక్త ప్రసరణ వ్యవస్థ మెరుగుపడుతుందని సకల రోగాలకు బెడ్ పెడుతుందని అన్నారు. అనంతరం హ్యూమన్ రైట్స్ ఎస్.గణేష్ మాట్లాడుతూ మానవ హక్కులను ఉల్లంఘన చెస్తే ఎంతటి వారినైనా చట్టపరంగా శిక్షించవచ్చని అన్నారు. మా సంస్థ ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా పనిచేస్తుందని అన్నారు. మీ పెద్దలకు ఎటువంటి సమస్యలు ఉన్నా ఆ సమస్యపై అవగాహన కల్పించి వారి హక్కును వినియోగించుకునే విధంగా సంబంధిత అధికారికి సమన్వయపరిచి న్యాయం జరిగే వరకూ మీ తరపున పోరాడుతామని అన్నారు. పిల్లలు చిన్నతనం నుంచే మంచి మార్పులు సంపాదించుకుంటూ మంచి అలవాట్లకు నేర్చుకుంటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తన చుట్టూ ఉన్నవారికి మంచి చేసే గుణం కలిగి వుండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు యోగ హాసనలు ప్రదర్శన చేశారు. మరియు కొంతమంది విద్యార్థులు స్పీచ్ కాంపిటీషన్లో పాల్గొన్నారు. స్పీచ్ కాంపిటీషన్ మరియు యోగాసనాలలో విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ అకౌంట్స్ మరియు ప్రోగ్రామ్స్ ఆఫీసర్కే.భానుచందర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 5.42 లక్షల మంది రైతులు..



**రావాల్సినది రూ.624 కోట్లు ఇప్పటి వరకు ఇచ్చింది 1.14 లక్షల మందికి రూ.26.94 కోట్లు మాత్రమే.. గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు రైతుల ఖాతాల్లో జమ**

**యాసంగి సీజన్ రైతు బంధు సాయం కోసం రైతాంగం ఎదురు చూస్తున్నది. సీజన్ ఇప్పటికే ప్రారంభం కాగా కొత్త ప్రభుత్వం ఈ నెల 10 నుంచి పెట్టుబడి సాయం ఇవ్వడం షురూ చేసింది. కానీ.. అందరికీ డబ్బులు పడకపోవడంతో అన్నదాతలు నిరాశ చెందుతున్నారు.**

జిల్లాలో 5.42 లక్షల మంది రైతులకు రూ.624 కోట్ల పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1.14 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు మాత్రమే జమ అయ్యాయి. గత యాసంగిలో కేసీఆర్ ప్రభుత్వం తొలి రోజే 1.41 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.43 కోట్లు జమ చేయగా.. ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే రైతుల అందాయి.

పాత పద్ధతిలోనే పెట్టుబడి సాయం..పంట పెట్టుబడి కోసం కేసీఆర్ ప్రభుత్వం ప్రతి సీజన్లో ఎకరానికి 5 వేల రూపాయలు రైతులందరి ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే. ఈ యాసంగి సీజన్కు కూడా రైతు బంధు ఇచ్చే ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ నేతల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ నిలిపివేసింది. అయితే.. తాము అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.7500 చొప్పున ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దాన్ని అమలు చేయడంలేదు. పాత పద్ధతిలోనే ఎకరానికి రూ.5వేలు ఇస్తున్నది.

ఈ నెల 3న కొలువుదీరిన కాంగ్రెస్ సర్కారు ఈ నెల 10నుంచి రైతు బంధు ఇస్తామని చెప్పి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం ప్రారంభించింది. కానీ.. జిల్లా వ్యాప్తంగా 5,42,406 మంది రైతులకు రూ.624,14,84,629 పెట్టుబడి సాయం ఇవ్వాల్సి ఉండగా.. ఇప్పటి వరకు 1,14,542 మంది రైతులకు రూ.26,94,65,516 మాత్రమే జమ చేసింది. ఒక గుంట జాగా నుంచి ప్రారంభం చేసి ఇప్పటి వరకు ఎకరం భూమి ఉన్న వారికి జమ చేసినట్లు తెలుస్తున్నది.

గత యాసంగిలో తొలి రోజే రూ.43 కోట్లు..కేసీఆర్ ప్రభుత్వం గత యాసంగి సీజన్లో తొలి రోజే రూ.43కోట్లు రైతుల ఖాతాల్లో రైతు బంధు జమ చేయగా..

ఈ సారి పది రోజులైనా రూ.26కోట్లు మాత్రమే పడ్డాయి. అప్పుడు మొత్తం 1.41 లక్షల వందికి 86,531 ఎకరాలకు సంబంధించి రైతు బంధు ఇచ్చింది. ఇప్పుడు ఈ పది రోజుల్లో 1.14 లక్షల మందికి 52,500 ఎకరాలకు మాత్రమే పడ్డాయి. దాంతో గత యాసంగిలో బీఆర్ఎస్ ప్రభుత్వం జమ చేసిన రైతు బంధు కంటే ఈ సారి చాలా ఆలస్యంగా రైతుల ఖాతాల్లో జమ అవుతుండటంతో తమకు ఎప్పుడు వస్తాయోనని పెద్ద రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతుల ఖాతాల్లో రూ.26.94 కోట్లు జమ

యాసంగి సీజన్కు సంబంధించి రైతు బంధు డబ్బును ప్రభుత్వం ఈ నెల 10నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నది. జిల్లాలో 5,42,106 మంది రైతులకు పెట్టుబడి సాయం రావాల్సి ఉండగా ఇప్పటి వరకు 1,14,542 మంది ఖాతాల్లో రూ.26,94,65,516 జమ అయ్యాయి. మిగిలిన రైతులకు కూడా వేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. గతంలో వేసిన విధంగానే ఈ సారి కూడా ఎకరానికి ఐదు వేల రూపాయల చొప్పున జమ అవుతున్నాయి.

రైతు బంధు కోసం ఎదురుచూస్తున్న... నేను ఐదెకరాల్లో పొలం పెట్టా. విత్తనాల కోసం కావాల్సిన డబ్బులు బయట తీసుకొచ్చినప్పటికీ ఇంకా నాటు వేసిన కూలోల్లకు ఇవ్వలేదు. దాంతోపాటు ఎరువులకు కూడా డబ్బులు కావాలి. రైతు బంధు వస్తదంటే దాని కోసమే ఎదురు చూస్తున్న. ఎప్పుడు సెల్లుకు మెసేజీ వస్తదేమోనని చూస్తున్న. డబ్బులు పడగానే ఎరువులు తీసుకొని రావాలి.

## నిరుపేద విద్యార్థినికి జాంబవవారసులం

# గ్రూపు ఆర్థిక చేయూత..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 /వైరా (అక్షరంన్యూస్)**

, వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెరుకూరి సాంబమూర్తి , లలిత దంపతుల కుమార్తె చెరుకూరి నివేదిత పచ్చిమబెంగాల్ లోని ఎన్ ఐ టి దుర్గాపూర్ లో ప్రస్తుతం బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది . ఫైనల్ ఇయర్ కాలేజి ఫీజు కొరకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జాంబవవారసులం గ్రూపు సభ్యులు అందరూ కలిసి సమకూర్చిన 53,500/- రూపాయలను ఖమ్మంలోని అంబేద్కర్ భవన్ లో ఖమ్మం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ చేతులమీదుగా విద్యార్థిని నివేదిత కు అందించటం జరిగింది . ఈ సందర్భంగా నివేదిత కుటుంబ సభ్యులు జాంబవవారసులం గ్రూపు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రూపు సభ్యులు కిన్నెర వెంకటేశ్వర్లు , పేరెల్లి శ్రీను , బొజ్జ గంగన్న , గుండ్ల రవి , మరికంటి కన్నారావు , ఆరెంపుల అంబేద్కర్ , పెనుగూరి కోటేశ్వరరావు , చేకూరి చైతన్య , పల్లెపోగు కృష్ణ , బొబ్బిలి భరత్ చంద్ర , నెమలి కిశోర్ , శ్రీను , సుదర్శన్ , పరిమళ రాము , మహేష్ , తిరుమలరావు , కోటి , రామకృష్ణ , రామారావు తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఘన సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం మహాసభ తరపున అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు , ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాస్ , వీరవిల్లి రాజేష్ , సమన్వయకర్త చారుగొండ లక్ష్మీ నరసింహారావు , సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి , అధికార ప్రతినిధి చలవాది నగేష్ , లీగల్ సెల్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు , అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కల్వకుంట్ల గోపాలరావు , హెల్త్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు , చిరు వ్యాపార సంఘ అధ్యక్షులు మిట్టపల్లి రవికుమార్ , మీడియా విభాగం చైర్మన్ కొత్తూరు రమేష్ , వాసవి సేవాదళ్ విభాగం చైర్మన్ పబ్బతి ప్రదీప్ కుమార్ , %ఎతీ%. డి పి సి రావు , లను ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ కార్యక్రమం కు నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , కోశాధికారి రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , బూర్లే పుల్లారావు , గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు , వెన్నెమురి వెంకట సుబ్బారావు , కందిబండ వేణుగోపాల్ , కురివెళ్ల గోపాలకృష్ణమూర్తి , వేంశెట్టి మోహన్ రావు , బూర్ల లక్ష్మీనారాయణ , వల్లాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు .

## ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఘన సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన పాలకవర్గాన్ని ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం మహాసభ తరపున అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు , ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాస్ , వీరవిల్లి రాజేష్ , సమన్వయకర్త చారుగొండ లక్ష్మీ నరసింహారావు , సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతయ్య , మహిళా విభాగం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి , అధికార ప్రతినిధి చలవాది నగేష్ , లీగల్ సెల్ కమిటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు , అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కల్వకుంట్ల గోపాలరావు , హెల్త్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు పసుమర్తి లక్ష్మణరావు , చిరు వ్యాపార సంఘ అధ్యక్షులు మిట్టపల్లి రవికుమార్ , మీడియా విభాగం చైర్మన్ కొత్తూరు రమేష్ , వాసవి సేవాదళ్ విభాగం చైర్మన్ పబ్బతి ప్రదీప్ కుమార్ , - డి పి సి రావు , లను ఘనంగా సన్మానించడం జరిగినది.

ఈ కార్యక్రమం కు నగర అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , కోశాధికారి రాయపూడి జయరాం , ఊటూరి లక్ష్మీనరసింహారావు , గుంటుపల్లి దివాకర్ గుప్తా , బూర్లే పుల్లారావు , గౌరవ సలహాదారులు చిన్ని కృష్ణారావు , వెన్నెమురి వెంకట సుబ్బారావు , కందిబండ వేణుగోపాల్ , కురివెళ్ల గోపాలకృష్ణమూర్తి , వేంశెట్టి మోహన్ రావు , బూర్ల లక్ష్మీనారాయణ , వల్లాల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు .

## గూడెం ప్రజల కరెంట్ కష్టాలు తీరేది ఎన్నడూ!!??

- అప్రకటిత కరెంట్ కోతలు నివారించండి.
- చెవిలో పూలు, ప్లకార్డులతో వినూత్న నిరసన.
- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్..




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జూన్ 23/ అక్షరం న్యూస్ – : నియోజకవర్గంలో అప్రకటిత విద్యుత్తు కోతలను నివారించాలని యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని భజన మందిరం ఎదురుగా గల విద్యుత్ డివిజన్ ఇంజనీరు కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులతో కలిసి చెవిలో పూలు, చేతిలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కొత్తగూడెంలో రికార్డు స్థాయిలో ఎండలు మండిపోతున్నాయని చంటి పిల్లలు, ముసలి వారు ఎండలకు ఉక్కపోతలకు బయట ఉండే పరిస్థితులు లేవని ఇంట్లో ఉందామనుకుంటే పగలు,రాత్రి అనే తేడా లేకుండా రోజుకు 20 సార్లకు పైగా అప్రకటిత విద్యుత్తు కోతలు విధిస్తున్నారని గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యుత్తు అధికారులు,జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విద్యుత్తు కోతలను నివారించాలని లేని యెడల భవిష్యత్ లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,జిల్లా ఉపాధ్యక్షుడు వీరు నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, తడికమల్ల దిలీప్, సంజీవ్, బరిగడి అచ్చయ్య, శరత్, దనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు.



శంకరపట్నం/కరీంనగర్/జూన్23(అక్షరం న్యూస్)

శంకరపట్నం పోలీస్ స్టేషన్‌కు కొత్తగా వచ్చిన ఎస్ఐ కట్కూరి శేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారు తిరుపతి, శంకరపట్నం మాజీ మండల యూత్ అధ్యక్షుడు హిసాముద్దీన్, టౌన్ ప్రెసిడెంట్ పూరెల్ల ప్రశాంత్ గౌడ్, బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంగోని శ్రావణ్, మాజీ వార్డు మెంబర్ గోడిశాల శ్రీకాంత్, మరియు మాజీ యూత్ జిల్లా కార్యదర్శి గోడిశాల ప్రవీణ్, ఇస్సాముద్దీన్ పాల్గొన్నారు. వీరంతా కలిసి ఎస్ఐ శేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.

## రాగంపేట అంగన్వాడీ కేంద్రముకి రాత పుస్తకాలు అందచేత

- పుస్తకాలు అందచేసిన రాగంపేట ఆర్య వైశ్య అసోసియేషన్ అధ్యక్షులు,
- హనుమాన్ టెంపుల్ చైర్మన్ నలుమాచు రాధా మనోహర్

చొప్పదండి /కరీంనగర్,జూన్ 23( అక్షరం న్యూస్)



చొప్పదండి మండలం లోని రాగంపేట అంగన్వాడీ పాఠశాల పిల్లలకు రాగంపేట ఆర్య వైశ్య అసోసియేషన్ అధ్యక్షులు, హనుమాన్ టెంపుల్ చైర్మన్ నలుమాచు రాధా మనోహర్ లు పదకొండవ ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా పిల్లలకు ముప్పై రాత పుస్తకాలు,పిల్లల ఆరోగ్యం కోసం పల్లి చిక్కీ ప్యాకెట్లను అందించారు. ఇదే కార్యక్రమంలో అయేషా బేగం పిల్లలకు ముప్పై రాత పలకలు,ఆల్మరాను అందించారు. ఈ సందర్భంగా రాధ మనోహర్ మాట్లాడుతూ ఈ వస్తువులను ఉపయోగించుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగగాలని ఆకాంక్షించారు. అంగన్వాడీ మేడం బొడ్ల సరోజ విద్యార్థులు ఉన్నతంగా ఉంటే దేశం అంత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ ఉపాధ్యాలు, తల్లిదండ్రులు లక్ష్మి, అనసూర్య, విజయ, శారద పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ వైరా (అక్షరంన్యూస్)

విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ పై ఆదివారం దాడికి పాల్పడిన వ్యక్తిపై వైరా

పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయటం జరిగింది. వైరా ఎస్సై పి.రామారావు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తగూడెం డిపోకు చెందిన బస్ నంబర్ ఏపీ 29%%2261 ఆర్టీసీ డ్రైవర్ ఈ శ్రీనివాస రావు ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం నుంచి కొత్తగూడెం వెళ్తుండగా మూడు గంటల సమయంలో వైరా మండలం స్టేజి పినపాక వద్ద తల్లాడవైపు నుండి టిఎస్04%జ్యు% 7688 ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెళ్తున్న కల్లూరు కి చెందిన చింతమల్ల గాంధీ ఫ్యామిలీతో ఖమ్మం వెళుతున్నాడు బస్సు డ్రైవర్ ఓవర్టేక్ చేశాడని చింతమల గాంధీ బస్సును అడ్డంగా బండి పెట్టి నన్నే ఓవర్టేక్ చేసి కటింగ్ ఇస్తావా అని అంటూ డ్రైవర్ శ్రీనివాస రావు పై చేతులతో దాడి చేశాడు. దాడి చేసిన వ్యక్తి వాహన వివరాలతో తెలుసుకున్న శ్రీనివాస రావు సోమవారం సాయంత్రం వైరా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అట్టి ద్విచక్ర వాహనదారుడిని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ పి రామారావు తెలిపారు.

# ఆర్నకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో మాదక ద్రవ్య నిరోధక వారోత్సవములు



చొప్పదండి /కరీంనగర్,జూన్ 23 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలం లోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆంటీ డ్రగ్ అవేర్నెస్ వారోత్సవాలు 2025 లో భాగంగా ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.అశోక్ కుమార్,కరీంనగర్ రూరల్ ఏరియా, చొప్పదండి మండల విద్యాధికారి పి.మోహన్ , చైల్డ్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ఏ సంపత్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొని ఆర్నకొండ పాఠశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వలన జరిగే అనర్థాలు గురించి వివరించారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యం వాడటం వలన చెడు వ్యసనాలకు లోనై చదువులు వదిలి , సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారనీ, గంజాయి, మార్ఫిన్, ధూమపానము లకు బానిసలై ఎంతటి ఆకృత్యాలు ,నేరాలు చేయడానికి వెనకాడరని, భారత ప్రభుత్వం నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్స్టాన్సెస్ చట్టాన్ని చేసిందని , మత్తుమందు కలిగి ఉన్నవారు లేదా దానిని పండించేవారు లేదా వ్యాపారం చేసేవారు కఠినంగా శిక్ష అర్హులు అవుతారని, మాదకద్రవ్యాల వ్యసన పరుల్ని డ్రగ్ అడిక్షన్ కేంద్రాలుబి మానసిక వైద్యుల ద్వారా చికిత్స చేసి కాపాడవచ్చునని తెలిపారు. విద్యార్థులు వాటి బారిన పడకుండా ఉండి మంచిగా చదువుకోవాలని, అలాంటి వారీ గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల విద్యాధికారి మోహన్ మాట్లాడుతూ పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్, ప్రహరీ క్లబ్బులు తరగతికి ఇరువురు విద్యార్థులతో మొత్తం పదిమంది విద్యార్థులచే ఒక ఉపాధ్యాయుని ఇన్చార్జిగా ప్రతి పాఠశాలలో ఏర్పాటు చేయడం అయినదని, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పినటువంటి మంచి మాటలను గ్రహించి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని , ఇంటి ఆవరణలో గాని పాఠశాల ఆవరణలో గాని మీకు ఎవరైనా మారక ద్రవ్య పరులు తారసపడిన, మిమ్మల్ని వేధించేవారు ఎదురుపడిన ఉపాధ్యాయులకు తెలుపగలరని కోరారు. చైల్డ్ హెల్ప్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ ఏ.సంపత్ మాట్లాడుతూ 18 సంవత్సరంలోపు వయస్సు గల బాలబాలికలు మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని మీ చుట్టుపక్కల గల వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, పరిచయం లేని నూతన వ్యక్తులు ఎవరైనా ఏమిచ్చినా తీసుకోకూడదని తెలిపారు. సెల్ఫోన్ వినియోగం అవసరం మేరకే వాడాలని దానికి వ్యసనంగా మారకూడదని , ఆప్స్ డౌన్లోడ్ చేసుకునే సమయంలో సమ్మతి తెలిపి , ఫోన్ లో ఫొటోస్ పెట్టిన వాటిని ఇతరులు మార్ఫింగ్ చేసి మనల్ని లోపర్చుకొనుటకు ప్రయత్నిస్తారనిబి జాగ్రత్తగా ఉండాలని , ఫోన్ వాడకం లో స్పృహ (కాన్షియస్నెస్) కలిగి ఉండాలని తెలిపారు. మిమ్ములను ఎవరైనా వేధించిన 1098 కు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాన్షియస్ క్లబ్ ఇన్చార్జ్ కానిగంటి రాజమౌళి, పాఠశాల ఉపాధ్యాయులు హరిత, వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, ఉమాదేవి , ప్రార్థన, అనిత, లక్ష్మి, చంద్రశేఖర్, కిషన్, మీనాక్షి, సిఆర్పి అశోక్, పాఠశాల సిబ్బంది విజయలక్ష్మి ,విజయ, విద్యార్థులు పాల్గొన్నారు

## మార్కెట్ లో అర్హులకే సేటర్లు కేటాయించాలి....

- ....అనర్హులను తొలగించాలి
- ....బీజేపీ రాస్తారోకో..



బెల్లంపల్లి,జూన్ 23(ప్రభాతసమాచారం)

భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి గారి ఆధ్వర్యంలో అర్హులకే బెల్లంపల్లి పట్టణం లోని కూరగాయల మార్కెట్ లో శెటర్స్ షాప్స్ ఇవ్వాలని అనర్హులు పెర్లు జాబితా నుండి తొలగించాలని మార్కెట్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతూ 30 40 సంవత్సరాల నుండి కూరగాయల అమ్ముతూ ఎండనక వాననక జీవనం సాగిస్తున్న వారికి మార్కెట్లో షెటర్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సంబంధించిన కౌన్సిలర్ భార్యలకు బంధువులకు షట్టర్లు కేటాయించారు. కాంగ్రెస్ అండదండలతోనే ఈ అవకతవకలు జరిగాయని అన్నారు అంతేకాకుండా ఏ రోజు వాళ్ళు కూరగాయల మార్కెట్లో అమ్మారని లంచాలు తీసుకుని షాప్ లు కేటాయించారా అని అడిగారు. అర్హులైన వారికి కాకుండా అనర్హుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అర్హులైన నిరుపేద చిరు వ్యాపారుల పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుని రాజుల అరవింద్ తాండూర్ మండలం ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్ సీనియర్ నాయకులు దూది ప్రకాష్ బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్ ఎస్సీ మోర్చా జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల జిల్లా కార్యదర్శి కోడి సురేష్ లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్ పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్ సల్లం సుమలత పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్ చింతకింది లావణ్య షేక్ గౌస్ బాబా కోదాటి కళావతి రాజేశ్వరి కార్యకర్తలు మరియు కూరగాయల మార్కెట్ చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు

## చల్లా కృష్ణయ్య కు పలువురు ఘన నివాళి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ బిజెపి పార్టీ అధ్యక్షుడు చల్లా నాగులు తండ్రి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.సోమవారం వారి నివాసంలో ఆయన దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి పార్టీ నాయకులు ఆపతి వెంకట రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగడాల లచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు ఎండి బహదూర్, పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయి చంద్,రాయల రమేష్, వెంకటకృష్ణ, దేవబత్తని సీతారాములు, తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ మల్లాల నవీన్ యాదవ్ కివ్వాలి

- తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్




బెల్లంపల్లి, జూన్23(అక్షరన్యూస్)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ మల్లాల నవీన్ యాదవ్ కి ఇవ్వాలని రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం రోజు ఆయన భీమారం మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఉపఎన్నికలస్థానంలో మల్లాల చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్ కి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని గతంలో ఎంఐఎం ఇండిపెండెంట్ గా రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి మెరుగైన ఓట్లతో ప్రతిపక్ష నాయకులకు చెమటలు పట్టించిన యాదవ ముద్దుబిడ్డ అని అన్నారు .అనేక సామాజిక సేవలు చేస్తూ నిరుపేదల పాలిట పెన్నిధిలా వెన్నుదన్నుగా ఉంటూ నీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజల బాగోగులను ఆయన లక్ష్యంగా భావిస్తున్న మల్లాల నవీన్ యాదవ్ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు దృష్టి సారించి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని కోరారు. 30 లక్షలు జనాభా ఉన్న యాదవులకు ప్రాధాన్యత కల్పించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఎట్టి పరిస్థితుల్లో నవీన్ యాదవ్ కే ఇవ్వాలని వారిని భారీ మెజారిటీతో గెలిపించుకొనికాంగ్రెస్ ప్రభుత్వానికి, గెలుపే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తూ గొల్ల కురుమ సంఘం ఏకమై అధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు మోతె సమ్మన్న సమ్మన్న యాదవ్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మెండి మలేష్ యాదవ్, భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్, సలహాదారు కోల కిట్టయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్, ఉపాధ్యక్షులు దార వేణి తిరుపతి యాదవ్ వేల్పుల ఐలయ్య యాదవ్ ,నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం చెక్కుల అందేజేత ....

బెల్లంపల్లి, జూన్ 23( అక్షరం న్యూస్)



బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతుల పశువులు విద్యుత్ ప్రమాదానికి గురై చనిపోయిన సంఘటనలో బాధితులకు ఆర్థిక పరిహారమును మాది జెడ్పిటిసి సభ్యులు ఆర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు.బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకట స్వామి ఆదేశాలతో మండలంలోని మంగేనపల్లి గ్రామానికి చెందిన వెనగంటి చిన్నన్న, జెదాం రాములు, హరీష్, కమల కు చెందిన గేదెలు 6 మాసాల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా ప్రభుత్వం నుండి ఒక్కొక్కరికి 40 వేల చొప్పున లక్ష అరవై వేల రూపాయలచెక్కులను పంపిణి చేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యుత్ ఏఈ దీక్షిత్, సబ్ ఇంజనీర్ ఆకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ,మాజీ సర్పంచ్ గాలి మధు,మాజీ కో అప్టెడ్ సభ్యులు జహీద్ అలీ ఉప సర్పంచ్ లు మధుసూదన్, తిరుపతి రెడ్డి,పూర్ణ చందర్ రెడ్డి, కుమ్మరి శ్రీనివాస్,నాయకులు ఆవుల మారి పున్నం,దొబ్బల పోశం తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి నిర్మూలిద్దాం ఎస్సై దీకొండ రమేష్





ఓదెల /పెద్దపల్లి జూన్ 23(అక్షరం న్యూస్)

గంజాయి రహిత గ్రామాలను తీర్చిదిద్దుదామని డ్రగ్స్ అలవాటు పడి జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎస్సై జి కొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా స్థానిక పోత్కాపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాలలో100 మొక్కలు నటినా ఎస్సై డి కొండ రమేష్ తో పాటు పోత్కపల్లి జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్సై దీకొండ, రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ, రమేష్ ఏఎస్ఐ లక్ష్మీరాజం, రైటర్ కె, రాజు, కానిస్టేబుల్స్ రాజేందర్, శివ శివ శంకర్,రాము, రజిత, ధనలక్ష్మి, ఉపాధ్యాయులు అమృత కిషోర్,ఇట్టం శ్రీనివాస్, హరికృష్ణ,రవి, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దు..

- డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి...
- వైరా ఎస్సై పుష్పాల రామారావు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23/ వైరా (అక్షరంన్యూస్)

విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వైరా ఎస్సై పి. రామారావు అన్నారు.. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు.



### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి...

విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని వైరా ఎస్సై పి. రామారావు అన్నారు.. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా మీ మనస్సును నయం చేయండి %ఒ% ఒక చెట్టును నాటండి- మందులకు నో చెప్పండిఅనే నినాదం అనే నినాదం తో గురువారం పోలీస్ స్టేషన్ బ్రమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం అందించిన వివరణ గోపిగా ఉంచబడుతుందన్నారు.

### పోలీస్ సిబ్బంది, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నినాదం తో గురువారం పోలీస్ స్టేషన్ బ్రమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ పై విద్యార్థులకు అవగాహన మరియు పిల్లలతో మొక్కలు

### నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు.

విద్యార్థులతో మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. మీ కాలనీ, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి,ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లయితే పోలీస్ దృష్టికి తీసుకురావాలన్నారు.

# అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు త్వరగా మంజూరు చేయాలి....

- ప్రజావాణిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఫ్జల్ బెల్లంపల్లి తాసిల్దార్ కు వినతి



బెల్లంపల్లి, జూన్ 23( అక్షరం న్యూస్)

అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులను త్వరితగతిన మంజూరు చేయాలని సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బెల్లంపల్లి తహసిల్దార్ ఎల్ కృష్ణకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి మొహమ్మద్ అఫ్జల్ తోపాటు 16వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ తో పాటు సోషల్ మీడియా ఇన్చార్జ్ దేవసాని ఆనంద్ తో పాటు పలువురు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులకు పరిష్కారం లభించడం లేదని రేషన్ కార్డుల కోసం వివరాలను అడిగితే సంబంధిత వివరాలు తమ వద్ద లేవంటూ అసంబంధమైన సమాధానాలు ప్రజలకు చెప్పడం ఏమేరకు సమావేశం అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రజావాణిలో ఫిర్యాదులకు త్వరితగతిన మోక్షం లభించేలా చర్యలు చేపట్టాలని రేషన్ కార్డులను సైతం మంజూరు చేసేలా అధికారులు చొరవలు చూపాలంటే విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సబ్బని రాజనర్స్ వెంగళ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఉంది అని కేసులు పెడితే ప్రజలే బుద్ధి చెప్తారు మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల /పెద్దపల్లి జూన్ 23

(అక్షరం న్యూస్) కేటీఆర్ కు అక్రమ నోటీసులు ఇచ్చినందుకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సందర్భంగా పలురుపై పోత్కపల్లి పోలీసులు అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసిన అధికార పార్టీ నాయకులు ఆగదాలకు అంతులేకుంట పోతుందని అధికారం ఉందని అక్రమ కేసులు పెడితే ప్రజలే బుద్ధి చెబుతారని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హెచ్చరించారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అక్రమ పెట్టిన కేసులన్నీ వెంటనే ఎత్తివేయాలని లేకపోతే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని 14 మందిపై కేసును నమోదు చేయడం అమానుషమని వెంటనే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచితంగా పుస్తకాల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూన్ 23/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని మల్లాయిపల్లి మండల పరిషత్ పాఠశా లలో తనకుమారుడుచదువుతుండడంతో ఆ విద్యార్థి తండ్రి తోట దత్తు పాఠశాలలో చదివే మొత్తం 34 మంది విద్యార్థులకు త న సొంతఖర్చులతో నోటు పుస్తకంతోపాటు పెన్ పెన్సిల్ లను పంపిణీ చేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యా ర్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణిం చినప్పుడే భవిష్యత్తు ఉజ్వలమవుతుంద ని అన్నారు అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయుడు విశ్వనాథం విద్యార్థులకు తన వంతు సహాయాన్ని అందజేసినందు కు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు

# ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ కి సంవత్సరం జైలు శిక్ష..?

- 3 వేల జరిమాన : ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి.

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నిర్లక్ష్యం గా ఎలాంటి హెచ్చరికలు లేకుండా మట్టికుప్పలను రోడ్ పై ఉంచి ,సింగరేణి ఉద్యోగి మృతి కి కారణమైన రామగుండం నగరపాలక సంస్థ గుత్తేదారు జంగపల్లి విశ్వతేజ కి సంవత్సరం జైలు శిక్ష?3 వేల జరిమానా విధిస్తూఖి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి తీర్పునిచ్చారు.ఓసీపీ 3 లో పంప్ ఆపరేటర్ గా పనిచేసే మంచిర్యాల్ గౌతమినగర్ కు చెందిన మేడిపల్లి నారాయణ (56) 20/10/2017 రోజున ఉదయం విధులకని తన ద్విచక్ర వాహనం పై విధులకు వస్తుండగా పోతన కాలనీ పాత పెట్రోల్ బంక్ సమీపం లో పైప్ లైన్ మరమ్మతులు చేయాల్సిన గుత్తేదారు గోదావరిఖని ఇందిరానగర్ కు చెందిన జంగపల్లి విశ్వతేజ నిర్లక్ష్యం గా ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకుండా మట్టికుప్పలను రోడ్ పై ఉంచగా వాటిని తప్పించ బోయి మేడిపల్లి నారాయణ అదుపుతప్పి తన ద్విచక్రవాహనం పై నుంచి క్రింద పడగ తలకు బలమైన గాయాల తో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు మేడిపల్లి కార్తీక్ ఫిర్యాదు మేరకు అప్పటి గోదావరిఖని రెండో టౌన్ ఎస్ ఐ ప్రస్తుత పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ ఐ అప్పాని వెంకటేశ్వర్ కేసు నమోదు చేసుకొని కోర్ట్ లో ఛార్జిషీట్ దాఖలు చేశారు.అనంతరం ప్రస్తుతం సీఐ కె.ప్రసాదరావు ఆధ్వర్యం లో టూ టౌన్ కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ (సీడీఓ)ఎలిగేటి మల్లేశం సాక్షులను కోర్ట్ లో ప్రవేశ పెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున ఏపీపీ నహీద పర్వీన్ తనవాదనలు కోర్ట్ లో వినిపించగా నిందితునిపై నేరం రుజువైంది దీంతో న్యాయమూర్తి శిక్ష ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.

# విపత్తు నిర్వహణ కోసం స్థానికంగా అందుబాటులో ఎన్.డి.ఆర్.ఎఫ్,ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు .... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (అక్షరంన్యూస్)

రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని జిల్లాలో వరద విపత్తుల నిర్వహణ కోసం ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎ స్ . డి . ఆ ర్ . ఎ ఫ్ బృందాలను ముందస్తుగా స్థానికంగా అందుబాటులో ఉంచినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం జిల్లాలో గత ఏడాది వచ్చిన భారీ వరదల దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా కేంద్రంలో 24 సభ్యులతో కూడిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందం, 24 సభ్యులతో కూడిన ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలను సమాయత్తం చేశామని, వీరికి అవసరమైన అన్ని రకాల సామాగ్రి అందుబాటులో పెట్టుకున్నామని, రానున్న రోజులలో ఎటువంటి పరిస్థితులు వచ్చిన, ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ ఎదుట బిఆర్ఎస్ పార్టీ ధర్నా

- గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు కి వినతిపత్రంఅందజేయుట జరిగింది



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 23 /అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుద్ధ్యం పనులు వెంటనే చేయాలి, వీధిలైట్లు ప్రతి కాలనీలో వేయాలి, డ్రైనేజీ పూడిక లు తీయాలి, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ మానే రామకృష్ణ ఆధ్వర్యంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు కి వినతి పత్రం అందజేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వా 18 నెలల పాలన గడిచిన సరే ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు ఈరోజు వరకు కూడా అమలు కాలేదు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేసేంతవరకు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున ప్రభుత్వం పై ఆందోళన చేస్తూ ప్రశ్నిస్తూనే ఉంటాం భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హామీలన్నీ అమలు చేసేంతవరకు కూడా దశల వారి ఆందోళన కార్యక్రమం చేపడుతూ ఉంటాం అని మానే రామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమానికి భద్రాచలం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సెల్ నాయకులు బి ఆర్ టి యు నాయకులు మరియు మహిళా నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున వచ్చి గ్రామపంచాయతీ ఎదుట ఆందోళన చేశారు.

# రైతుల ఖాతాల్లో 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)

రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 406 కోట్ల 36 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 15 ఎకరాల వరకు పున్న 3 లక్షల 31 వేల 397 మంది రైతులకు 406 కోట్ల 36 లక్షల 62 వేల 570 రూపాయలను రైతు భరోసా వానాకాలం - 2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా యుద్ధం ఆపాలి

- బిబిఎస్.వీరయ్య, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు.




జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దేశాలు జరుపుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని,శాంతి నీ నెలకొల్పాలని ఈ రోజు సిపిఎం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పార్టీ ఆఫీసు నుండి ర్యాలీ గా వెళ్లి మెయిన్ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం తెలియచేయడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఎస్.వీరయ్య హాజరై మాట్లాడుతు ఇరాన్ దేశంలో రసాయనిక ఆయుధాలు తయారు చేస్తున్నారని అదేవిధంగా అణ్వాయుధాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు మోపి ఇజ్రాయెల్ ఇరాన్ పై ఎలాంటి హెచ్చరిక లేకుండా బాంబులతో దాడులు చేశారని అన్నారు. అమెరికా దేశం ఇరాన్ లో అణ్వాయుధాలు ఉన్నాయో లేవో తెలుసుకోవడానికి సర్వే చేయిస్తే అలాంటిది ఏం లేదని సర్వే రిపోర్ట్ ఇచ్చారని ఆయన అన్నారు. అయినప్పటికీ అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్ తో కలిసి యుద్ధం చేయడం సిగ్గుచేటని అన్నారు. కానీ మొదట అణ్వాయుధాలు తయారు చేసిన దేశం అమెరికా దేశం అని అంతే కాకుండా హిరోషిమా,నాగసాకి మీద దాడి చేసింది అమెరికా దేశం అని అన్నారు. మరో అడుగు ముందుకేసి ఇరాన్ అధ్యక్షులు యుద్ధం ఆపి చర్చలకు రాకపోతే ఇరాన్ అధ్యక్షులును చంపేస్తాం అని అమెరికా అధ్యక్షులు ట్రంపు నిస్సిగ్గగా మాట్లాడం సిగ్గుచేటని అన్నారు.యుద్ధం మొదలు పెట్టింది ఇజ్రాయెల్ దేశం అయితే ఆ దేశాన్ని మరింతప్రోచ్చహించెల ఉందని అన్నారు. అంతే కాకుండా ఈమధ్య భారత్ పాకిస్థాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంలో కూడా నేనే యుద్ధాన్ని ఆపానని ట్రంప్ చెప్పడం అందుకు దాన్ని మోడీ వ్యతిరేకించక పోవడం పైగా అమెరికా దేశం నుండి వస్తువుల దిగుమతి పై ఎలాంటి సుంకాలు ఇదించవద్దని అమెరికా దేశ అధ్యక్షులు హెచ్చరించిన మోడీ మౌనంగా ఎందుకు ఉండాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి దాసోహం అవుతారా లేక ప్రపంచ శాంతికి అనుకూలంగా ఉంటారా తేల్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ .ముత్యం రావు, వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి,ఎం.రామా చారి,జిల్లా కమిటీ సభ్యులు గణేష్,కొమురయ్య,జ్యోతి, బిక్షపతి, రవీందర్, శైలజ, నాయకులు నర్సయ్య, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి,నాగమణి, శివకుమార్ అరవింద్, బిక్షపతి, సమ్మక్క, అనూష,నర్సింగరావు,రమ ,లింగయ్య, వెంకటస్వామి, భాస్కర్, మల్లేష్,సందీప్, శ్రవణ్,సారయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి జిల్లా క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే వెంకట్రావు

- జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 23 /అక్షరం న్యూస్ : ఆగస్టు 2 నుండి 7 వరకు కేరళలో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు అభినందించారు. క్రీడాకారు లు అందరూ బంగారు పతకాలు సాధించాలని కోరుకుంటూ, ప్రత్యేకంగా గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని పోటీలలో పాల్గొనబోతున్న డీవీ శంకర్రావు ని జాతీయ స్థాయిలో బంగారు పతకం తేవాలని ప్రోత్సాహించారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మహంతి వెంకటకృష్ణాజి మాస్టర్-2 కేటగిరీలోని 74 కేజీల విభాగంలో, డివి శంకర్రావు గారు మాస్టర్ 4 కేటగిరిలోని 83 కేజీల విభాగంలో, పాల్వంచకు చెందిన కిలారి భవాని శంకర్ మాస్టర్ 2 కేటగిరిలోని 93 కేజీల విభాగంలో , మేదరమెట్ల రంగారావు మాస్టర్ 2 కేటగిరిలోని 105 కేజీల విభాగంలో ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో జిల్లా స్థాయి , రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి ( సిటీ స్టైల్ జిమ్ కోచ్ ) జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ గుగులోత్ శోభన్ నాయక్, భద్రాచలం పంచాయతీ ఈవో శ్రీనివాస్, ఎండి నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ను కలిసిన జిల్లా డైరెక్టర్లు



ఓదెల /పెద్దపల్లి జూన్ 23

(అక్షరం న్యూస్) పెద్దపల్లి జిల్లాలో ఉన్న మత్స్య కార్మికుల అభివృద్ధికి తోడ్పడాలని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మత్స్య కార్మికుల కు గత ప్రభుత్వ ఆయంలో బవన.నిర్మాణానికి భూమికి కేటాయించడం జరిగిందని అది ఇప్పటివరకు పురోగతి లేకపోవడంతో దాన్ని వెంటనే జిల్లా మత్స్య కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లాలో ఉన్న కొన్న గ్రామంలో పెద్దమ్మ గుడి లేకపోవడం వాటి చుట్టూ పడారిగోడ అదేవిధంగా మత్స్య కార్మికులకు వచ్చే నాణ్యమైన పిల్లల వచ్చే విధంగా అదేవిధంగా మత్స్య కార్మికులకు సబ్సిడీపై వచ్చే మొబైల్స్ స్కూటర్లు మరియు కొన్ని గ్రామాలలో సభ్యత్వం కానీ గ్రామాలు ఉన్నాయని వెంటనే సభ్యత్వం అయ్యేవిధంగా అధికారులను ఆదేశించాలని అదేవిధంగా మత్స్య కార్మికుల అభివృద్ధికి సహకరించాలని మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి మత్స్య కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా డైరెక్టర్ కోరారు ఈ సందర్భం ఎమ్మెల్యే విజయ రమణారావు వెంటనే మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి సంప్రదించి మరియు చైర్మన్ మెట్టు సాయికుమార్ కి ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలు వివరించారు అనంతరం సభ్యులతో కలిసి ఒకరోజు కలిసి మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హామీ ఇచ్చినారు అని డైరెక్టర్లు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు సిట్ల శ్రీనివాస్ ఆయిల వీరస్వామి శ్రీకాంత్ మొండయ్య ఓదెల ఎక్స్ వైస్ ఎంపీపీ పిట్టల రవికుమార్ ముదిరాజ్ ఎక్స్ ఎం పి టి సి సొప్పరి రాజయ్య ముదీ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం సత్తా చాటాలి...

- కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలో ఎండగట్టాలి...
- భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి...
- పోలవరం ముంపు పై రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపి కేంద్రంతో,ఏపీ ప్రభుత్వంతో మాట్లాడాలి...
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు...
- క్షేత్రస్థాయిలో ప్రజాపోరాటాలు నిర్వహించాలి..
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్..
- ప్రారంభమైన సిపిఎం పట్టణస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు..



భద్రాద్రికొత్తగూడెం /భద్రాచలం /జూన్ 23 /అక్షరం న్యూస్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భద్రాచలం పట్టణంలో సిపిఎం సత్తా చాటాలని పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరిగే సిపిఎం భద్రాచలం పట్టణ రాజకీయ శిక్షణ తరగతులు కామ్రేడ్ చందర్రావు భవన్ నందు ప్రారంభమయ్యాయి. ముందుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి శిక్షణా తరగతులను ప్రారంభించారు. పార్టీ నిర్మాణం,పని పద్ధతులు అంశాన్ని కామ్రేడ్ మచ్చా వెంకటేశ్వర్లు బోధించగా పార్టీ కార్యక్రమం అఖిలభారత మహాసభల తీర్మానంను పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ బోధించడం జరిగింది. మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతోందని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందుతుందని విమర్శించారు.. భద్రాచలం అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని వీడాలని, పోలవరం సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి కేంద్రంతో, ఏ.పీ ప్రభుత్వంతో మాట్లాడాలని అన్నారు.పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ.జే. రమేష్ మాట్లాడుతూ రోజురోజుకి ప్రజా సమస్యలు పెరిగిపోతున్నాయని ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. అసమానతలు లేని సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. రెండు రోజులపాటు జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపల్ గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు డి సీతాలక్ష్మి పార్టీ పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,నకిరికంటి నాగరాజు, ఎస్ భూపేంద్ర, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్ సిహెచ్ మాధవరావు, కొలగాని రమేష్, ఎస్ అజయ్ కుమార్, కనక శ్రీ,, చాట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

## అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (అక్షరంన్యూస్)

ప్రజావాణి అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి అర్జీలు స్వీకరించారు.ఖమ్మం పట్టణం పంపింగ్ వెల్ రోడ్డు గ్రీన్ మార్కెట్ ప్రాంతానికి చెందిన కొప్పు ప్రభావతి, కొప్పు పద్మావతి, కొప్పు సంపత్ కుమార్ లు 30వ డివిజన్ సర్వే నెంబర్ 135, 136 లో తమ ముగ్గురికి 4716 చదరపు గజాల స్థలం ఉందని, ఇందులో 616 గజాలు నగర పాలక సంస్థ ఆక్రమించి పార్క్ కట్టారని, తమ భూములు తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ఖమ్మంకు రాస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.చింతకాని గ్రామానికి చెందిన పి. జగన్నాథం తాను నిరుపేద దివ్యాంగుడినని, తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్. రామారావు సర్వే నెంబర్ 220 నందు 2 ఎకరాల 27 గుంటల వ్యవసాయ భూమి ఉందని, దీనిని కాలువ అలైన్మెంట్ కోసం సేకరణ చేశారని, మారిన అలైన్మెంట్ ప్రకారం ఒక ఎకరం 20 గుంటలు మాత్రమే స్వీకరించారని, సేకరించిన భూమిలో ఒక ఎకరం 7 గుంటల భూమి మిగిలిందని, దీనిని తిరిగి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ పరిశీలించి నివేదికను 7 రోజులలో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజర్ల మండలం బొట్లకుంట గ్రామానికి చెందిన గుర్రం అమృతమ్మ తన భర్తకు అంగవైకల్యం ఉందని, తాము చాలా పేదరికంలో ఉన్నామని, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- హాట్ స్పాట్ లలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు..
- ప్రతి రోజూ పిల్లలకు పాఠశాల ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన..
- సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)

సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నాడు, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సీజనల్ వ్యాధుల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో వచ్చే అవకాశం ఉందని, వీటి నియంత్రణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు అధికంగా అవగాహన లేకుండా ఉండడం వలన, సరైన పారిశు ధ్యం లేని ప్రాంతాలలో అధికంగా వస్తుంటాయని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ మన పరిసరాలను మనం శుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధులను పూర్తి స్థాయిలో నియంత్రించగలమని అన్నారు. చికిత్స కంటే, నివారణ ఎంతో మేలని కలెక్టర్ అన్నారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించక పోవడం వల్ల డయేరియా అధికంగా వస్తుందని, ఇది పిల్లలకు తొందరగా అటాక్ అవుతుందని అన్నారు. ప్రతి పి.హెచ్.సి., సబ్ సెంటర్ ల వద్ద అవసరానికి మించి 10 శాతం బఫర్ స్టాక్ తో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ఉదయం ప్రేయర్ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో దీనిపై చర్చ పెట్టాలని అన్నారు. గత సంవత్సరం అధికంగా కేసులు నమోదైన ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా ఎంపిక చేసి అక్కడ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల వద్ద ఎటువంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరగకుండా స్పెషల్ శానిటేషన్ బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు స్టాక్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని, తక్కువ ఉంటే వెంటనే దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. డెంగ్యూ వైరస్ సాంపిల్స్ టెస్టింగ్ విస్తృతంగా చేయాలని అన్నారు. లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో టెస్టింగ్ చేయాలని, ప్రతి ఏరియా ఆసుపత్రి, పి.హెచ్.సి వద్ద అవసరమైన కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పోరేషన్ లో ప్రత్యేక పారిశుధ్య చర్యలను ప్రతి వారం వర్షా కాలం సీజన్ ముగిసే వరకు చేయాలని అన్నారు. ప్రతి శుక్రవారం ఇంటింటికి వెళ్లి నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుద్ధ్య జాగ్రత్తలు పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పాత కూలర్లు, కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, ఉపయోగం లో లేని పాత్రలు, టైర్ లలో నీరు నిల్వ ఉండకుండా చూసు కోవాలని, సీజనల్ వ్యాధులను గత ఏడాది నుంచి ఇప్పటికి ఎంత తగ్గించామనే అంశం పై మన పని తీరు ఆధారపడి ఉంటుందని అన్నారు.సమీక్ష లో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి హాస్టల్స్, కేజిబీవీ ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని అన్నారు. 7, 8 వ తరగతి పిల్లలతో సంక్షేమ హాస్టళ్లలో ఫుడ్ కమీటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ మరియు ఉచిత నేత్ర శస్త్ర చికిత్సా శిబిరములు

- భద్రాచలంలో ది.29.06, 2025న మరియు దుమ్ముగూడెంలో 30,06, 2025న ప్రజలు సద్వినియోగపర్చుకోగలరు
- ప్రాజెక్టు ఆఫీసర్ ఐటిడిఎ బి.రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 23 /అక్షరం న్యూస్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లయన్స్ క్లబ్, వికాస తరంగిణి భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎస్ఆర్ ఐ వాసవి అసోసియేషన్ యుఎస్ఏ వారి సహకారంతో పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కొరకు ఉచిత కేన్సర్ వ్యాధి నిర్ధారణ, చికిత్స మరియు ఉచిత కంటి శస్త్ర చికిత్సశిబిరములు ఆదివాసీ గిరిజనులు, పేద ప్రజల సంక్షేమం కోసం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ నర్సింగ్ కాలేజి నందు ది.29.06, 2025న ఆదివారం మరియు 30.06.2025న సోమవారం దుమ్ముగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించబడుతున్నవి. ఈ ఆరోగ్య శిబిములకు సంబంధించిన కరపత్రాలను సోమవారం ఐటిడిఎ ప్రాజెక్టు ఆఫీసరు బి.రాహుల్ విడుదల చేస్తూ, వైద్య ఆరోగ్యశాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు.ఈ శిబిరములలో కేన్సర్ లక్షణాలు గల వారికి ప్రఖ్యాతి చెందిన కేన్సర్ వ్యాధి చికిత్సలో నిపుణులైన యంఎన్ జె కేన్సర్ ఆసుపత్రి హైదరాబాద్ 1000 పడకల ఆసుపత్రి వారి బృందముతో పాటు భద్రాచలంకు చెందిన డాఎవి. జయభారతి స్త్రీల వైద్య నిపుణురాలు డా?యం. మధుమోహన్ రెడ్డి-సర్జికల్ ఆంకాలజిస్టు, డా?పి. ప్రజ్ఞ-గైనిక్ ఆంకాలజిస్ట్ నిపుణులైన వైద్యులచే నిర్వహించబతున్నదని, మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరములు, అవసరమైన వారికి కేటరాక్ట్ కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడునని, సహకారం అందించిన ప్రాజెక్టు అధికారి, ఐటిడిఎ భద్రాచలం కి రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డాఎఎస్. ఎల్. కాంతారావు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ శిబిరములో ఉచితంగా పరీక్షలు చేసి ఆరోగ్యశ్రీ ఉన్న వారికి ఆ పథకం ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందించబడునని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొనగలరని తెలిపినారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో-ఆర్డినేటర్ డా?ఎస్.ఎల్.కాంతారావు, డాఎ ఆర్. చైతన్య- డిప్యూటి డిఎం మరియు హెచ్వి, వై. సూర్యనారాయణ, ఎ.జగదీష్, బి.రాజారెడ్డి, వి. కామేశ్వరరావు, కె. అబ్రహం, గట్టు వెంకటాచారి, నక్కా వెంకన్న యాదవ్, డాఎభాను ప్రసాద్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ డా. శ్రీజ చేతుల మీదుగా ఎన్.ఎస్.పి.సి.- 2025 పోస్టర్ ఆవిష్కరణ..

- జూలై 1 నుంచి విద్యార్థుల కోసం
- పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం..




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ ( ఎన్ ఎస్ పి) 2025 పోస్టర్‌ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ కలెక్టరేట్ లో సోమవారం ఆవిష్కరించారు. నేషనల్ గ్రీన్ కోర్ ఈ పోస్టర్ రూపొందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల పర్యవసానాల నుండి రక్షణకు విద్యార్థులలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశైలిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాల వేరుచేసే అలవాట్లను విద్యార్థులలో అలవరచాలని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు ఈ పోటీలో పాల్గొన వలసిందిగా అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.“%నూా=ఞ -ంష్ట్రవ ఔఋఎ శీట ాఱటవ%” అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.పి.సి. పోటీని పర్యావరణ సంరక్షణ గతివిధి (%ూా+%) నిర్వహిస్తోందని, ఈ పోటీకి జూలై 1 నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ పోటీకి కేంద్ర విద్యా, పర్యావరణ మంత్రిత్వ శాఖల సహాయ సహకారం ఉందన్నారు. ఫలితాలు ఆగస్టు 30న ప్రకటించబడతాయన్నారు.1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థుల వరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహించబడుతుంది. %జుఎశీవీఱ్మీఋఎ ాజూజూ% ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ లభ్యమవుతుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదని అదనపు కలెక్టర్ అన్నారు. మొక్క నాటుతున్న, నీరు సేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.గత సంవత్సరాలలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఎన్.ఎస్.పి.సి. పోటీలో ఈ ఏడాది మరింత విస్తృతమైన విద్యార్థుల బాగస్వామ్యం ఆశిస్తున్నామన్నారు. అన్ని విద్యా సంస్థల ప్రధానులూ, ఉపాధ్యాయులూ విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహించబడుతుందని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చని అన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతీ విద్యార్థికి ఈ-సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందని, వివరాలకు: https://ecomitram.app/nspc సంప్రదించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్, సిఎంఓ రాజశేఖర్, అకడమిక్ అధికారి రామకృష్ణ, జిసిడబ్ల్యూఓ తులసి, వివిధ మండలాల ఎంఇఓ లు పాల్గొన్నారు.

# మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి ...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పోలేపల్లి గ్రామంలో భూ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి..
- మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23( అక్షరంన్యూస్)

మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రణాళికాబద్ధంగా చేపట్టి, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల, భూ సేకరణ పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.గత సంవత్సరం వచ్చిన వరద, మున్నేరు నదికి ఇరువైపులా నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ, భూ నిర్వాసితులకు ఇచ్చే ప్రభుత్వ స్థలం వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, వీటీ కోసం మొత్తం 245 ఎకరాల భూమి అవసరమని, ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న భూమిలో 5 కిలోమీటర్ల మేర పనులు జరుగుతున్నాయని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన 138 ఎకరాల పట్టా భూమి సేకరణ చేయాలని నిర్ణయించామని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అభివృద్ధి చేసి పరిహారంగా అందించేలా స్థానిక రైతులను ఒప్పించాలని అన్నారు. మున్నేరు నదికి ఇరువైపులా సేకరించాల్సిన పట్టా భూముల రైతులతో పలుమార్లు చర్చలు జరిపి 70 ఎకరాల వరకు ఒప్పించామని అధికారులు తెలిపారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో వెంచర్, 100 ఫీట్ రోడ్డు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేసిన భూమి పట్టాదారులకు అందించాల్సి ఉంటుందని అన్నారు. పోలేపల్లి ఏరియాను ముందు గ్రౌండ్ లెవెలింగ్ పనులు, 100 ఫీట్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పోలేపల్లి గ్రామంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ లాగా అంతర్గత రోడ్లు, స్కూల్స్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి వారం పనుల పురోగతి నిర్దేశిత లక్ష్యాలను పెట్టుకోవాలని అన్నారు. ప్రకాష్ నగర్ చెక్ డ్యాం బ్యాక్ వాటర్ కారణంగా ముంపు పెరుగుతుందని, దానిని తొలగించడానికి ప్రతిపాదనలు పంపామని అధికారులు తెలిపారు. ప్రభుత్వ శాఖలతో ఫాలో అప్ అవుతూ త్వరగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం డిస్టిబ్యూటరీ కాల్వల నిర్మాణం పనులకు, సింగరేణి, జాతీయ రహదారుల నిర్మాణం అవసరమైన భూ సేకరణపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్ గౌడ్, నేషనల్ హై వే పిడి రామాంజనేయ రెడ్డి, మేనేజర్ దివ్య, ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల మోత మోగిస్తున్న పంత్



భారత జట్టు వైస్ కెప్టెన్, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో మరో రికార్డు నెలకొల్పాడు. ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న మొదటి టెస్ట్ మూడవ రోజున, పంత్ ఓలీ పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే ఒక ప్రత్యేక క్లబ్‌లో చేరాడు. పోప్ క్యాచ్ పట్టుకున్న వెంటనే పంత్ తన టెస్ట్ కెరీర్‌లో 150వ క్యాచ్ పూర్తి చేశాడు.ఇప్పుడు రిషబ్ పంత్ భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేసిన మూడో వికెట్ కీపర్ అయ్యాడు. అతని కంటే ముందు, మాజీ దిగ్గజ ఆటగాడు %మీా% ధోని, సయ్యద్ కిర్మాణి ఈ ఘనత సాధించారు. ఈ క్యాచ్‌తో, పంత్ భారతదేశం తరపున వికెట్ కీపర్‌గా మొత్తం 151 క్యాచ్‌లు, 15 స్టంపింగ్‌లతో సహా 166 మంది బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేశాడు. మూడో రోజున ఇంగ్లాండ్ జట్టు తమ ఇన్నింగ్స్‌ను 209/3 తొ మొదలు పెట్టింది. ఇంగ్లీష్ జట్టు తరపున, వారి బ్యాట్స్‌మన్ ఓలీ పోప్, హ్యారీ బ్రూక్ క్రీజులో ఉంటూ భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ ఓలీ పోప్‌కు ఆఫ్ స్టంప్ వెలుపల వైడ్ బంతిని విసిరిన వెంటనే, పోప్ దానిపై కట్ షాట్ ఆడాడు. అంతే బంతి ఓలీ బ్యాట్ అంచున తగిలి నేరుగా రిషబ్ పంత్ చేతుల్లోకి వెళ్లింది. పోప్ 137 బంతుల్లో 14 ఫోర్ల సహాయంతో 106 పరుగులు చేసి అవుట్ అయ్యాడు.ఈ వికెట్‌తో, రిషబ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో 150 క్యాచ్‌లు పూర్తి చేశాడు. ఈ ఘనత సాధించిన భారతదేశం తరపున మూడో వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ బ్యాట్‌తో కూడా అద్భుత ప్రదర్శన చేశాడు. అతను కేవలం 178 బంతుల్లో 134 పరుగులు చేశాడు, ఇందులో 12 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. ఇది అతని టెస్ట్ కెరీర్‌లో ఏడో సెంచరీ. పంత్ ఇప్పుడు భారతదేశం తరపున టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ కూడా అయ్యాడు. పంత్ తన ఇన్నింగ్స్‌లో మరో రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ అద్భుతమైన సెంచరీ కారణంగా, పంత్ టెస్ట్ క్రికెట్‌లో ఆసియాలో అత్యంత వేగంగా 3000 పరుగులు చేసిన వికెట్ కీపర్‌గా నిలిచాడు. రిషబ్ పంత్ కేవలం 40 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి ఈ ఘనత సాధించాడు. 3వ రోజు వర్షం కారణంగా ఆటకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఆట త్వరగా ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత్ తన రెండో ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 90 పరుగులు చేసి, ఇంగ్లాండ్‌పై 96 పరుగుల ఆధిక్యంలో ఉంది. కెఎల్ రాహుల్ 47 పరుగులతో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ 6 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు టాస్ గెలిచి ఇండియాకు బ్యాటింగ్ అవకాశాన్ని ఇచ్చింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగుల స్కోరు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్ సెంచరీలు చేశారు. దీనికి సమాధానంగా, ఇంగ్లాండ్ జట్టు 465 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓల్లీ పోప్ అద్భుతమైన సెంచరీ సాధించగా, హ్యారీ బ్రూక్ 99 పరుగులు చేశాడు. భారత జట్టు బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మరోసారి 5 వికెట్లు పడగొట్టాడు. ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, మొహమ్మద్ సిరాజ్ 2 వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో 6 పరుగుల ఆధిక్యంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్, యశస్వి జైస్వాల్‌ను కేవలం 4 పరుగులకే బ్రైడాన్ కార్సే చేతిలో అవుట్ అయ్యాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్ రెండో వికెట్‌కు 66 పరుగులు జోడించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. బెన్ స్టోక్స్ సుదర్శన్‌ను 30 పరుగుల వద్ద అవుట్ చేయడంతో ఈ భాగస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేశాడు.అర్ధ సెంచరీకి చేరువలో ఉన్న కెఎల్ రాహుల్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి 4వ రోజు ఆధిక్యాన్ని నిర్మించాలని చూస్తున్నాడు.

# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

### ఫెయిల్యూర్ ఆశించలేదు...క్షమించండి

### ప్రేక్షకులకు మణిరత్నం వినతి




భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన ’థగ్ లైఫ్’ నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు. ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది. ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి. థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్. అలా మొత్తంగా ’థగ్ లైఫ్’ బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన ’థగ్ లైఫ్’ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609